



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 15-12-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 75 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## జనవరి 9న ఈబీసీ నేస్తం అమలు

### కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం స్పందన వీడియో కాన్ఫరెన్స్



తాడేపల్లి: కొత్త ఏడాదిలో పెన్షన్ రూ.2500కు పెంచుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. జనవరి 1, 2022 నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించారు. సీఎం జగన్ మంగళవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో స్పందన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం.. డిసెంబర్, జనవరిలో నిర్వహించే కార్యక్రమాలను వెల్లడించారు. డిసెంబర్ 21న సంపూర్ణ గృహహక్కు పథకం, డిసెంబర్ 28న ఈ ఏడాది ఏప్రిల్ తర్వాత చేపట్టిన వివిధ పథకాలు, కార్యక్రమాల కింద వివిధ కారణాలవల్ల మిగిలిపోయిన లబ్ధిదారులకు ప్రయోజనాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

జనవరి 9న ఈబీసీ నేస్తం అమలు చేస్తామని.. అగ్రవర్ణాల్లోని నిరుపేద మహిళలకు (45-60ఏళ్లు)3

తరువాయి 2లో..

## ఏపీలో 3 కొత్త మెడికల్ కాలేజీలకు ఆమోదం

- రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో మూడు కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు ఆరోగ్య శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి పవార్ తెలిపారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే 13 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉన్నాయని చెప్పారు.

ప్రధానమంత్రి స్వస్థ్య సురక్ష యోజన కింద తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కాలేజీ, అనంతపురంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అభివృద్ధికి కూడా ఆమోదం తెలిపినట్లు మంత్రి చెప్పారు. ఇవి కాకుండా పిడుగురాళ్ళ, పాడేరు, మచిలీపట్నంలో కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.

## ఉచిత పథకాలతో ఏపీలో ఎక్కువగా రెవెన్యూ లోటు

### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్



దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో 2019-20 ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ రెవెన్యూ లోటు ఉందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఊహించిన దానికంటే ఎక్కువ లోటు ఉందని సీతారామన్ వెల్లడించారు. రాజ్యసభలో భాజపా ఎంపీ జీవీఎల్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తోన్న అమ్మ ఒడి, ఉచిత విద్యుత్ లాంటి ఉచిత పథకాల వల్ల ఏపీలో రెవెన్యూ లోటు ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. ఏపీలో ఆర్థిక క్రమశిక్షణ లోపంతో లోటు పెరిగిందని కాగ్ నివేదిక స్పష్టం చేస్తోందని ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ తెలిపారు.

## టెక్నికల్ కోపరేషన్ ప్రాజెక్టు

## ఏపీ-ఎఫ్ఏవో మధ్య ఒప్పందం

### ఆర్‌బీకేలకు సాంకేతిక, ఆర్థికంగా సాయం అందించనున్న ఎఫ్ఏవో, ఐసీఏఆర్



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని యునైటెడ్ నేషన్స్‌కు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) బృందం, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్(ఐసీఏఆర్) ప్రతినిధులు కలిశారు. సుస్థిర వ్యవసాయ - ఆహార వ్యవస్థలను అలవర్చుకోవడంతో పాటు రాష్ట్రంలో రైతుల సామర్థ్యాన్ని పెంచేందుకు ఎఫ్ఏఓ - ఏపీల మధ్య టీసీపీ(టెక్నికల్ కోపరేషన్ ప్రాజెక్టు) ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వ్యవసాయశాఖ

తరువాయి 2లో..

## విశాఖ పోర్టులో 1112 పోస్టులు ఖాళీ

న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : విశాఖపట్నం పోర్టులో మొత్తం సిబ్బంది సంఖ్య 4003 ఉండగా 1112 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పోర్టుల శాఖ మంత్రి శ్రీ శర్బానంద సోనోవాల్ వెల్లడించారు. విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ విశాఖపట్నం పోర్టుతోపాటు దేశంలోని మేజర్ పోర్టులలో అనేక ఏళ్ళుగా టెక్నాలజీ, మెకనైజేషన్ కారణంగా చోటు చేసుకున్న మార్పుల కారణంగా ప్రైవేట్ పోర్టులతో పోల్చుకుంటే మేజర్ పోర్టులలో సిబ్బంది సంఖ్య అవసరమైన దానికంటే చాలా ఎక్కువగా ఉన్నట్లు మంత్రి చెప్పారు. అందువలన మేజర్ పోర్టులలో సిబ్బందిని అవసరం మేరకు మాత్రమే ఉంచాలని నిర్ణయించినట్లు ఎంపీ విజయ సాయిరెడ్డి తెలిపారు.

## ఢిల్లీ జంతర్‌మంతర్ బీసీ సంఘాల ఆందోళన..

### వైఎస్సార్‌సీపీ మద్దతు



ఢిల్లీ: కులాలవారీగా జనగణన చేపట్టాలంటూ ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద బీసీ సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఈ ధర్నాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన బీసీ సంక్షేమ సంఘాలు పాల్గొన్నాయి. కాగా ఈ ధర్నాకు వైఎస్సార్‌సీపీ ఎంపీలు మద్దతు తెలిపారు. ధర్నాలో ఎంపీలు మార్గాని భరత్,

తరువాయి 2లో..

## అత్యుత్తమ ప్యాకేజీ ఇచ్చేలా సీఎస్ కమిటీ ప్రతిపాదనలు



అమరావతి: ఉద్యోగ సంఘాల నేతలతో రాష్ట్ర ప్రభుత్వసలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చర్చలు ముగిశాయి. ఉద్యోగులు ఎంత పీఆర్సీ ఆశిస్తున్నారనే విషయం పై నేతలతో చర్చించారు. ఉద్యోగ సంఘాల నేతలతో సీఎం చర్చించే అవకాశం ఉందని ఈ సందర్భంగా సజ్జల తెలిపారు. ఉద్యోగులకు ఇప్పటికే 27 శాతం ఐఆర్ ఇస్తున్నామని.. 14.29 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడం వల్ల ఉద్యోగులకు ఎలాంటి నష్టం ఉండదన్నారు. 14.29 శాతం ఫిట్‌మెంట్ వల్ల ఐఆర్ కంటే రూపాయి కూడా తగ్గదని.. ఎక్కువగానే లబ్ధి ఉంటుందని స్పష్టం చేశారు. ఉద్యోగులు కోరే 45 శాతం సాధ్యం కాదని

తరువాయి 2లో..

## ఎమ్మెల్యే రోజా ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక సమస్య.. దారి మళ్లింపు



రేణిగుంట: నగరి ఎమ్మెల్యే రోజా, తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడితో పాటు పలువురు ప్రముఖులు ప్రయాణిస్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో రాజమహేంద్రవరం-తిరుపతి ఇండిగో విమానాన్ని దారి మళ్లించారు. రేణిగుంటకు రావాల్సిన విమానం బెంగళూరుకు మళ్లించారు. విమానంలో రోజాతో పాటు 70 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రస్తుతం విమానం

తరువాయి 2లో..

## దేశ రక్షణలో సైనికుల త్యాగాలకు జోహార్

### జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున

### జిల్లా లో ఘనంగా స్వర్ణిమ్ విజయ్ వర్ష్ వేడుకలు





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : : దేశ రక్షణలో సైనికుల త్యాగాలకు మనం గర్వించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భారత్ పాకిస్తాన్ యుద్ధం లో విజయం సాధించి 50 సంవత్సరాల సందర్భంగా స్వర్ణిమ్ విజయ్ వర్ష్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఫాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులు, వారి వితంతువులు, యుద్ధంలో గాయపడిన వారిని, వారి సేవలను గౌరవించుకోవడం మన కనీస భాద్యతని పేర్కొన్నారు. 1971 డిసెంబరు 3వ తేదిన భారత, ఫాకిస్తాన్ యుద్ధం ప్రారంభమైనదని, ఈ యుద్ధంలో మన సైన్యం వీరోచితంగా పోరాడి విజయం సాధించారన్నారు. ఈ సందర్భంగా వీరమరణం పొందిన సైనికుల యొక్క వితంతువులు ముగ్గరికి రూ.10వేల చొప్పున అందజేసారు. యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు మెమెంటోలు అందజేసారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్వో శ్రీనివాసమూర్తి, సైనిక సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి.వి.రాజారావు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు



గాజువాక: (విజయభానున్యూస్) : ఎస్సీ దళితులపై దుర్భాషలాడి, దాడికి పాల్పడ్డాడని 74వ వార్డ్ కు చెందిన సత్యారావు అనే వ్యక్తి పై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విభాగం ఏసిపి మోహన్ రావుకు మంగళవారం గాజువాక ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో దాడులను ఖండిస్తూ వినతి పత్రం అందజేయడం జరిగింది.

ఈ సందర్బంగా ఎస్సి ఎస్టీ సంఘం ప్రతినిధులు గంగులూరి రోజారాణి, మర్దపూడి పరదేశీ మాట్లాడుతూ సత్య రావు అనే వ్యక్తి ప్రతిసారి దళితులైన వెంకట్రావు, దేవిల పై మీరు మాదిగ, మాల జాతికి చెందినవారని, చిన్న చూపు చూడడం మాదిగ మాల అనే మాటలతో దూషించడం జరుగుతుందని, ఇదే కేసు విషయంలో సత్య రావు స్కూటీ లో ఉన్న కత్తిని తీసుకొని న్యూ పోర్ట్ సిఐ సత్య రావు పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సత్యారావు పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏసీపీ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో సంపూర్ణం, రాజారావు, వెంకట్రావు, విమల తోమస్ దేవి తదితరులు ఉన్నారు.

# మాడుగుల లో కాంగ్రెస్ పార్టీ జన జాగరణ ర్యాలీ




వి మాడుగుల (విజయభాను న్యూస్) : మండల కేంద్రమైన మాడుగుల లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జన జాగరణ యాత్ర ర్యాలీ నిర్వహించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండలరావు ఆధ్వర్యంలో మాడుగుల గాంధీ పార్క్ నుండి గ్రామ వీధుల్లో నుండి బస్టాండ్ వరకు ర్యాలీ సాగింది ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాహుల్గాంధీ, శైలజానాథ్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ ఈ జన జాగరణ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. పెరిగిన నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలును వ్యతిరేకిస్తూ అలాగే ఇటీవల నిర్వహించిన రైతన్నల నల్ల చట్టాల ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన సుమారు 700 మంది రైతులకు 30 లక్షలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ స్థాయి నాయకుడు కాలింగ్ బలరాం, మాజీ జెడ్పిటిసి భీమర శెట్టి భవాని, బిసి సెల్ అధ్యక్షులు బాలి బోయిన అప్పారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పుట్టా రామయ్యగుప్త తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న మెట్ల మార్గం లోని హనుమత్ ఆలయంలో ఘనంగా హనుమత్ వ్రతం



సింహాచలం:శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యం లోసింహ గిరి మెట్ల మార్గంలోని పురాతన శ్రీ ఆంజనేయ స్వామి వారి వార్షిక హనుమత్ వ్రతం విశేష ఉత్సవాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు ఈ వేడుకను ఈ సారి విశేషంగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు గణపతి పూజ పున్యాహవచనం జరిపించారు



మూడవ రోజు, తమల పాకుల సింధూర పూజలు అర్చకులు స్వామివారికి నిర్వహిస్తారని ఎంవి సూర్య కళ తెలిపారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు

# అభివృద్ధి అంతా టీడీపీ హయాంలోనే జరిగింది

**- వి మాడుగుల టీడీపీ ఇన్చార్జి పివిజి కుమార్**



వి మాడుగుల విజయ భాను న్యూస్ : గ్రామాల అభివృద్ధి అంతా టిడిపి హయాంలోనే జరిగిందని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పి వి జి కుమార్ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని ఎం కోడూరు గ్రామంలో ప్రజా సమస్యలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత రెండు నెలలుగా పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పర్యటిస్తుమన్నారు. వైసీపీ పాలన అధ్వాన్నంగా ఉందని నిత్యవసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్యుడు బ్రతక లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రోడ్లన్నీ శిధిలమై అధ్వానంగా ఉన్నాయని ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రైతులకు రెండు పంటలు పండించే జలాశయాలను టిడిపి హయాంలో నిర్మించామని నేడు వాటికి మరమ్మతులు చేసే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండున్నరేళ్ళలో రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయవలసి ఉందని ఈ ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం వలన నిరుద్యోగ సమస్య ఏర్పడిందన్నారు. 70 రూపాయలు ఉండే వైన్ ధరను 170 రూపాయలకు పెంచారు అన్నారు. పింఛన్లను ప్రతి ఏడాది పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ అలా పెంచలేదు అన్నారు. పెట్రోల్ ధరలు పెంచి రెండున్నర ఏళ్లలో 28 వేల కోట్లు రాష్ట్ర ప్రజల వద్ద నుండి వసూలు చేసినప్పటికీ రహదారులు అభివృద్ధి పరచ లేదన్నారు. జగన్ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పుప్పల అప్పల రాజు, జిల్లా రైతు సంఘం నాయకులు గొల్లవిల్లి శ్రీరామ్మూర్తి, చీడికాడ మాజీ జడ్పీటీసీ సత్యవతి, తారకరామా రిజర్వాయర్ చైర్మన్అప్పన వెంకట రమణ, గ్రామ శాఖ అధ్యక్షుడు మింది వరాహ మూర్తి, టిడిపి నాయకులు అప్పన్న భాస్కరరావు, మజ్జి విశ్వనాథం, కొట్నల త్రినాధ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ చొరవతో ఎట్టకేలకు వెలుగులు



మధురవాడ విజయ భాను న్యూస్ : మహా విశాఖ 5వ వార్డు పరిధి పరదేశిపాలెం(బోయపాలెం జంక్షన్)పి.పి.-1, జె.ఎన్.ఎం.యు. ఆర్ ఎం కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన వీధి దీపాల సమస్యకు ఎట్టకేలకు మోక్షం కలిగింది 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత చొరవతో మంగళవారం స్తంభాలకు దీపాలను అమర్చారు, చీకటి పడితే ప్రధాన రహదారులు అందకారంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కార్పొరేటర్ మొల్లి హేమలత దృష్టికి తీకురాగా స్పందించి జీవీఎంసీ అధికారుల సహకారంతో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి జిల్లా నాయకులు మొల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఢిల్లీ జంతర్‌మంతర్

# బీసీ సంఘాల ఆందోళన..

## వైఎస్సార్‌సీపీ మద్దతు

మోపిదేవి వెంకటరమణ, పిల్లి సుభాష్ చంద్రబోస్, గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య హాజరయ్యారు.

కాగా అనేక చిన్నచిన్న కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయంగా గుర్తింపు తెచ్చారన్నారని ఎంపీ మోపిదేవి వెంకటరమణ అన్నారు. బీసీలు బలహీన వర్గాలకు చెందిన వారే కానీ బలహీనులు కాదని.. బీసీలకు కేటాయించే బడ్జెట్ సరిపోవట్లేదని ఎంపీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. సామాజిక వెనుకబాటు ఉన్నవారికి రిజర్వేషన్లు అందాలన్నారు. జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేస్తున్నామని బోస్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే రోజా ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక సమస్య.. దారి మళ్లింపు

బెంగళూరులో సురక్షితంగా దిగినట్లు రేణిగుంట ఎయిర్‌పోర్ట్ వర్గాలు తెలిపాయి. సాంకేతికలోపాన్ని సరిదిద్దేందుకు కావాల్సిన మెకానిజం రేణిగుంటలో లేనందునే బెంగళూరు తరలించారని వెల్లడించాయి. సమస్యను పరిష్కరించిన తర్వాత విమానం రేణిగుంట చేరుకోనున్నట్లు తెలిపాయి. మరోవైపు విమానం దారి మళ్లింపుపై రోజా స్పందించారు. తామింకా ఫ్లైట్‌లోనే ఉన్నామని.. డోర్స్ ఓపెన్ కావడం లేదని చెప్పారు. ఇంకా సూచనలు రావాల్సి ఉందని విమాన సిబ్బంది చెబుతున్నారని తెలిపారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను విడుదల చేశారు.

## అత్యుత్తమ ప్యాకేజీ ఇచ్చేలా

# సీఎస్ కమిటీ ప్రతిపాదనలు

కమిటీ చెప్పిందన్నారు. కరోనాతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా దిగజారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా అత్యుత్తమ ప్యాకేజీ ఇచ్చేలా సీఎస్ కమిటీ ప్రతిపాదనలు చేసిందని పేర్కొన్నారు. సీఎస్ కమిటీ సిఫార్సు చేసిన ఫిట్‌మెంట్‌ను పెంచే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పీఆర్‌సీ అమలుకు ఏడెనిమిదేళ్లు పడుతోందని.. సెంట్రల్ పే కమిషన్ ప్రకారం పదేళ్లకు ఒకసారి ఇచ్చినా నష్టం ఉండదన్నారు. సీపీఎస్ రద్దుపై సీఎం జగన్ స్వయంగా హామీ ఇచ్చారని సజ్జల గుర్తు చేశారు. దీనిపై కమిటీలు అధ్యయనం చేస్తున్నాయని.. త్వరలోనే సీపీఎస్‌పై స్పష్టం వస్తుందని సజ్జల తెలిపారు.

# జనవరి 9న ఈబీసీ నేస్తం అమలు

ఏళ్లలో రూ.45వేలు లబ్ధి చేకూరనుందన్నారు. జనవరిలోనే రైతు భరోసా అమలు చేస్తామని.. తేదీ త్వరలోనే ప్రకటిస్తామని సీఎం తెలిపారు. కోవిడ్‌లో కొత్త ఒమిక్రాన్ వేరియంట్ వచ్చిందని.. కొత్త వేరియంట్‌కు విస్తృతంగా వ్యాపించే లక్షణం ఉందని సీఎం అన్నారు. ఏపీలో కరోనా రికవరీ రేటు 99.21 శాతంగా ఉందన్నారు. జగనన్న స్మార్ట్ టౌన్ పథకం ద్వారా మధ్య తరగతికి లబ్ధి చేకూరుతుందన్నారు. సరసమైన ధరలకు లిటిగేషన్ లేని భూములు కేటాయింపులు చేస్తున్నామన్నారు. పథకం విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరును నిత్యం పర్యవేక్షించాలన్నారు.

వ్యవసాయానికి ప్రభుత్వం అండగా ఉంటోందన్నారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర కచ్చితంగా అందాలన్నారు. తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారు.

# టెక్నికల్ కోపరేషన్ ప్రాజెక్టు ఏపీ-ఎఫ్ఏవో మధ్య ఒప్పందం

స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య.. టోమియో షిచిరి, కంట్రీ డైరెక్టర్ (ఇండియా), ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్(ఎఫ్ఏఓ) యునైటెడ్ నేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఏ కె సింగ్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

అందరికీ ఆహార భద్రతపై అంతర్జాతీయంగా ఏఫ్ఏఓ కృషి చేస్తోంది. రాష్ట్రంలో ఆర్బీకేలకు సాంకేతికంగా, ఆర్థికంగా సాయం అందించనుంది. రైతు భరోసా కేంద్రాల బలోపేతం చేసేందుకు ఎఫ్ఏఓ, ఐసీఏఆర్ సహకరించనున్నాయి. వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతనంగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులు, ఆర్బీకే సిబ్బంది, అధికారులు, శాస్త్రవేత్తలకు ఎఫ్ఏఓ శిక్షణ అందించనుంది. ఉత్తమ సాగు యాజమాన్య పద్ధతుల్లోనూ రైతులకు శిక్షణ అందించనుంది.

ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మార్పులను ప్రతినిధులకు సీఎం వైఎస్ జగన్ వివరించారు. ఆర్బీకేల ద్వారా రైతులను ఆదుకోవడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. గతంలో నకిలీ విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల వాడకం వల్ల రైతుల తీవ్రంగా నష్టపోయారని.. ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనడానికి చేసిన ప్రయత్నంలో భాగంగా ఆర్బీకేలు వచ్చాయని సీఎం అన్నారు. అలాగే రైతులకు మద్దతు ధర లభించేలా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. ఇ- క్రాపింగ్ గురించి సీఎం వివరించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో వ్యవసాయరంగంలో పెను మార్పులు వస్తున్నాయన్నారు.

కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, వ్యవసాయశాఖ కమిషనర్ హెచ్ అరుణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ వీసీ అండ్ ఎండీ జి శేఖర్‌బాబు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దాలి

**- ఎంఎంహెచ్ఓ రాజేష్**



ములగాడ : (విజయభాను న్యూస్) : సీజనల్ వ్యాధుల నివారణకు పై స్థాయి నుండి క్రింద స్థాయి వరకూ ఉన్న సంబంధిత అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బందితో పాటు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, గ్రామ వాలెంటీర్లు అహర్నిశలు శ్రమిస్తున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు కూడా తమవంతు సహకారాన్ని అందించి సీజనల్ వ్యాధుల రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దాలని జీవీఎంసీ జోన్ - 5 ప్రజా ఆరోగ్య శాఖ సహాయ వైద్యాధికారి రాజేష్ స్థానిక ప్రజలకు సూచించారు. మంగళవారం 58వ వార్డు పరిధి శ్రీహరిపురం రామనగర్ లో సీజనల్ వ్యాధుల నివారణపై మల్కాపురం ఏరియా మలేరియా విభాగం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతీ మంగళ, శుక్రవారాల్లో సచివాలయ సెక్రటరీలు సీజనల్ వ్యాధుల నివారణకు చేపడుతున్న డ్రైడే కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొవాలన్నారు. ఇంట్లో నీటి నిల్వలను ప్రతీ మూడు రోజులకు ఒకసారి ఖాళీ చేయాలని అలాగే ఇంటి ఆవరణలో టైర్లు, వాడి పడేసిన కొబ్బరిబొండాలు, బిరడాలు లేని సీసాలు, మూతలు లేని కుండీలు, నీటి తొట్టెలను ఉంచరాదన్నారు.అలాగే కోవిడ్ అయిపోయిందని ప్రజలంతా భావిస్తున్నారని కాని కరోనా ఇంకా పొంచి ఉందని కోవిడ్ క్రొత్త వేరియంట్ ఒమీక్రాన్ శరవేగంగా వ్యాప్తి చెందుతుందని ప్రజలంతా కోవిడ్ నిబంధనలకు లోబడి వ్యక్తిగత భధ్రతలను పాటించాలని నవంబర్, డిసెంబరు, జనవరి మాసాల్లో వచ్చే క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగల వలన కరోనా విజృంభించే అవకాశం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే హెచ్చరికలు జారీచేసిందని కాబట్టీ ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా జీవీఎంసీ కౌన్సిల్ ఆమోదించిన చెత్తపన్నును ఈ నెల నుండి స్లమ్ లో గల ప్రతీఇంటికి నెలకు 60 రూపాయలు, స్లమ్ కాని కాలనీలలో గల నివాసాలకు ఇంటికి నెలకు 120 రూపాయిల చొప్పున తమ పరిధిలో గల సచివాలయాల శానిటరీ సెక్రటరీలకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ సత్యనారాయణ, మలేరియా ఇనిస్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్, మల్కాపురం ఏరియా మలేరియా సూపర్ వైజర్ దుల్లా శ్రీనివాసరావు, సచివాలయ శానిటరీ సెక్రటరీ జ్యోష్న వార్డు మలేరియా సూపర్ వైజర్ వి విజయకుమారి తదితరులతో పాటు గ్రామ వాలెంటీర్లు పాల్గొన్నారు.

# కొప్పర్తిలో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయాలి

**- రాజ్యసభలో ప్రభుత్వానికి వి.విజయసాయి రెడ్డి విజ్ఞప్తి**

న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : కేంద్ర ప్రభుత్వం 4,445 కోట్ల రూపాయల వ్యయంతో దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన ఏడు మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్, అప్పరెల్ పార్కు (మిత్రా)లలో ఒక దానిని ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్ఆర్ కడప జిల్లా కొప్పర్తిలో నెలకొల్పవలసిందిగా మంగళవారం రాజ్యసభలో వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ప్రతిపాదించిన మిత్రా పార్కు ద్వారా స్పిన్నింగ్, డైయింగ్, ప్రింటింగ్ వంటి ప్రక్రియలు ఒకే చోట చేపట్టే వీలు కలుగుతుంది. తద్వారా టెక్స్‌టైల్ వాల్యూ చైన్ యావత్తు ఒకే చోట సమీకృతం అవుతాయి. మిత్రా పార్కులలో అత్యాధునిక మౌలిక వసతుల కల్పన జరుగుతుంది. ఫలితంగా రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఈ పార్కుల ద్వారా దేశీయంగా, అంతర్జాతీయంగా టెక్స్‌టైల్ రంగంలోకి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించవచ్చని విజయసాయి రెడ్డి అన్నారు.

వైఎస్ఆర్ కడప జిల్లా కొప్పర్తి ఇప్పటికే అనేక టెక్స్‌టైల్ ఆధారిత పరిశ్రమలతో అభివృద్ధి పథంలో కొనసాగుతోంది. ఇటీవల ఈ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం మెగా ఇండస్ట్రియల్ హబ్‌ను ఏర్పాటు చేసింది. కాబట్టి మిత్రా పార్కు అభివృద్ధికి అవసరమైన రోడ్డు, రవాణా వంటి మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని విజయసాయి రెడ్డి అన్నారు. గత కొన్నేళ్ళుగా ఈ ప్రాంతం పెట్టుబడిదారులకు గమ్యస్థానంగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనేక ప్రోత్సాహకాలు, సబ్సిడీలను ప్రకటించి ఈ ప్రాంతాన్ని పెట్టుబడిదారుల అనుకూల ప్రాంతంగా ప్రమోట్ చేస్తోందని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

దేశంలో కాటన్, సిల్క్ అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉంది. రాష్ట్రంలో నాలుగున్నర లక్షల మంది నిపుణులైన హ్యాండ్‌లూమ్, పవర్‌లూమ్ కార్మికులు ఉన్నారు. అభివృద్ధి చెందిన స్పిన్నింగ్, ప్రాసెసింగ్ రంగం ఉంది. కాబట్టి మిత్రా పార్క్ ఏర్పాటు రాష్ట్రానికి గణనీయమైన మేలు చేస్తుంది. మిత్రా పార్క్ రాష్ట్రం మొత్తానికి ఇది ఏకైక నోడల్ పాయింట్‌గా అభివృద్ధి చెంది సప్లై చైన్ సమీకృతం కావడానికి దోహదం చేస్తుందని విజయసాయి రెడ్డి అన్నారు.

# మాడుగుల నియోజకవర్గం ప్రజలే నా ఆస్తి

**- 2024లో వైసీపీ మరలా విజయ ఢంకా మోగిస్తోంది**
**- ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు**
**- ఉత్సాహంగా మండల వైసీపీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం**





దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : నియోజకవర్గ ప్రజలే నా ఆస్తి అని నన్ను నమ్ముకున్న పార్టీ నాయకులు కార్యకర్తల కోసం సిద్ధాంతపరంగా నీతి నిజాయితీతో అహర్నిశలు కష్టపడి పని చేస్తానని ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని వాకపల్లి గ్రామ సమీపంలోని చందన వేలి గార్డెన్ లో మండల వైసిపి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు బూరె బాబురావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం సమిష్టిగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పని చేస్తానన్నారు. కష్టాల్లో ఉన్న పార్టీ శ్రేణులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీని బలోపేతం చేసే విషయంలో తాను తప్పు చేయనని, పార్టీని అడ్డుపెట్టుకుని ఎవరైనా తప్పు చేసినట్లు రుజువైతే అటువంటి వారిని సహించమని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త తలెత్తుకునేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. అటువంటి సువర్ణ పరిపాలన అందిస్తున్న సీఎం వైయస్ జగన్ పై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రతి ఒక్కరు తిప్పు కొట్టాలన్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ శత్రువులతో వీరోచితంగా పోరాడి వైసిపి అన్ని స్థానాల్లో అఖండ విజయం సాధించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

మాడుగుల నియోజకవర్గం లో వైసిపి పార్టీకి సమర్థవంతమైన నాయకత్వం ఉందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి వైసీపీ విజయఢంకా మోగిస్తోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలులో భాగంగా జరిగిన ఒక చిన్న తప్పును ప్రతిపక్షాలు భూతద్దం పెట్టి చూడడం సరికాదన్నారు. అటువంటి వారికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన నూతన ఎంపీపీ, జడ్పిటిసిలను ఎమ్మెల్యే బూడి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జడ్పిటిసి కర్రీ సత్యం, రెడ్డి జగన్ మోహన్ రావు, పెదబాబు, జానకిరామ్, రాజారావు, కొండలరావు, వైస్ ఎంపీపీ బుల్లి లక్ష్మి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, దాడి జగన్, కర్రి సూరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ సబ్సిడీపై ఇచ్చే పశు దానాన్ని
# రైతులు వినియోగించుకోండి
**మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన**



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలం రావాడ పంచాయితీలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే టిఎమ్అర్ పశు దానాను రైతులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కోన రామారావు, మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరావు, సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు హజరై లబ్ధిదారు లుకు అందజేశారు. అనంతరము వక్తులు మాట్లడుతూ జగన్మోహన్ రెడ్డి రైతుఅన్నలును గుర్తించి ఇస్తున్న టిఎమ్ అర్ సబ్సిడినీ లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలానీ కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావలి వాసు, రావాడ వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కె వి అప్పలరాజు, వెటర్నరీ అసిస్టెంట్ నూక రత్నం, రేఖ, ముసలినాయుడు, రాజు, వాలంటీర్ రవి తదితర రైతులు పాల్గొన్నారు.

# సౌజన్యకు విద్యావిభాగంలో వర్సిటీ డాక్టరేట్



వీసీ ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న సౌజన్య

ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్): విద్యా విభాగం పరిశోధక విద్యార్థిని ఇసుకపట్ల సౌజన్యకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు పర్యవేక్షణలో 'ఏ స్టడీ ఆన్ ద స్కూల్ మేనేజిరియల్ పెరఫార్మెన్స్ ఆఫ్ హెడ్ మాస్టర్స్ ఎట్ ప్రైమరీ లెవెల్' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను సౌజన్య స్వీకరించారు. ఈ సందర్భంగా సౌజన్యను విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## 20 మంది లబ్ధిదారులకు
# గ్యాస్ స్టౌవ్‌లు పంపిణీ



గ్యాస్‌ను అందిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : గొలుగొండ మండలంలో పుత్తడి గైరంపేట గ్రామంలో భారతి గ్యాస్ పంపిణీ గ్రామ సర్పంచ్ పత్తి రమణ చేతుల మీదుగా మంగళవారం పంపిణీ చేశారు. గ్యాస్‌బం, రెగ్యులేటర్ వంటివి ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో పాకలపాడు స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌పాత్ లో ఉన్న దుకాణాలు తొలగించాలి
**అరకులోయ తహశీల్దార్**



అరకులోయ (విజయభాను న్యూస్) : పర్యాటక కేంద్రమైన అరకులోయలో ప్రధాన రహదారికి ఇరువైపులాపుట్ పాత్ మీద ఉన్న చిరు వ్యాపారులపై విట్టు పర్యాటక కేంద్రమైన ప్రధాన రహదారి రోజు రోజుకి వాహనాలు సోదరులకు అంతరాయం కావడంతో ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కాయగూరల వ్యాపారులకు మంగళవారం స్థానిక తాసిల్దార్ ఆదేశాలనుసారం పెద్దలబుడ్డు పంచాయతీ. అరకు వ్యాలీ టౌన్షిప్ విఆర్వో మంగళవారం పుట్ పాత్ ల ఉన్న దుకాణాలు తొలగించాలని దండోరా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అరకు వ్యాలీ టౌన్ ఆర్ ఐ మోహన్ రావు. వీఆర్వో. కోటేశ్వరరావు. వీఆర్ఏలు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

**O.S. 187 /2018**

Between:
Musini Suryanarayana ...Plaintiff.
And
V. Ananda Raju ...Defendant

SUMMONS

To
D1: V. Ananda Raju, S/o Krupanandam, Hindu, Aged, 52 years, working as Chargeman, Emp.No.110784, S.M.S.C.C.D (O). Visakhapatnam Steel Plant, Visakhapatnam resident of Qrt.No.356D, Type-B, Near Shopping Mall, Steel Plant, Visakhapatnam.

Please take notice that the above named Plaintiff has instituted the above suit against the Defendant for recovery of amount of Rs.1,48,400/- under the guise of promissory note dated 20.3.2016 and for other reliefs and the same stands posted to 30.12.2021 for your appearance on that day at 10-30 AM. You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail, else the matter will be determined in your absence, exparte.

(As per the orders of the Honourable Court).

NALI SESHU KUMAR
Advocate for Plaintiff

## ప్రశిక్షణ శిబిరంలో
# కొయ్యూరు బీజేపీ నేతలు



ఎమ్మెల్సీతో నాయకులు

కొయ్యూరు (విజయభాను న్యూస్) : అరకు పార్లమెంటు జిల్లాలో ఈ నెల 14, 15, 16 తేదీల ప్రశిక్షణ శిబిరాన్ని ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు, మండల ప్రధాన కార్యదర్శి కొర్రు నూకరాజు, బిజెపి గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు రీమల చందరరావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అర్జున్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కాకరాపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ వేధింపులతో
## మధ్యాహ్న భోజన నిర్వాహకులను తొలగించడం అన్యాయం
**తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా..., వినతి**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : రాజకీయ వేధింపులతో మధ్యాహ్న భోజన నిర్వాహకులను తొలగించడం అన్యాయమని మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ వెంకటేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిడ్డేమిల్ కమిటీ జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న మాట్లాడుతూ జిల్లాలో అనేక పాఠశాలలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎన్నో ఏళ్ళుగా పని చేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులను తొలగించాలని చూస్తున్నారన్నారు. ప్రస్తుతం సాలికమల్లవరం పాఠశాలలో మిడ్డేమిల్ వర్కర్‌గా పని చేస్తున్నా పెదిరెడ్ల మహాలక్ష్మిని స్థానిక కమిటీ సభ్యులు తొలగించాలని సంబంధిత అధికారులకు కోరడం సరైంది కాదన్నారు.

స్థానికుల ఫిర్యాదు మేరకు ఎంఇఒ పాఠశాలలో భోజన నాణ్యతపై పలుమార్లు పరిశీలించి రుచికరంగా భోజనం పెడుతున్న నివేదిక అందించారన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు తక్షణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిడ్డేమిల్స్ సభ్యులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. 39/2019**

**బిట్వీన్ :**
**బల్ల చంద్రశేఖర్** ... **ప్లయింటిఫ్ (వాది)**
**మరియు**
**కొటాన ఈశ్వరరావు** ...**డిఫెండెంట్ (ప్రతివాది)**

పై నెంబరు దావాలో కొటాన ఈశ్వరరావు S/o. అమ్మతల్లి, వయస్సు 45, రైల్వే ఎంప్లాయి, R/o. నార్త్ సింహాచలం, గోపాలపట్నం ప్రతివాదిగా యున్నారు. యీ ప్రతివాది పైన బల్లా చంద్రశేఖర్ S/o. లేటు అప్పలరాజు ప్రాంశరీ నోటు దావా వేసియున్నారు. సదరు దావా **తేది 22-12-2021** నాటికి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా తేదిన ఉదయం **10.30 గంటలకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని కొత్తవలస కోర్టును హాజరు కావలెను. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానం చేయబడును.

**వాది తరపు న్యాయవాది**

**N.Sri Rama Murthy**
**Advocate**
**Kothavalasa**
**Vizianagaram**
**Pin : 535183**
**Ph: 8498819579**

IN THE HONOURABLE COURT OF THE **PRINCIPAL SENIOR CIVIL JUDGE** AT VISAKHAPATNAM
**O.S.No. 57 of 2021**

BETWEEN
Pinipey Sree Vidya and Four Others ...Plaintiffs
AND
Pinipey Radhakrishna and eleven Others ...Defendants
To
**D-5:** Kanaka Rao, Proprietor, J.T.Cabs, Door No.4-46-19, Peda Waltair, Visakhapatnam-530003, State of Andhra Pradesh.
**D-7:** Ananthalu Sai Koushik, father's name not known to the plaintiffs, Hindu, aged about 35 years, residing at Ground Floor, Door No. 4-46-19, Peda Waltair, Visakhapatnam-530003, State of Andra Pradesh.
**D-8:** Dalbani Sobha Rani, husband name not known to the plaintiffs, Hindu, aged about 38 years, residing at First Floor, Door No.4-46-19, Peda Waltair, Visakhapatnam-530003, State of Andra Pradesh.

**NOTICE**

Please take notice that the above O.S.No.57 of 2021 filed by the plaintiffs against D-5 Kanaka Rao, D-7 Ananthalu Sai Koushik and D-8 Dalbani Sobha Rani and others on the file of II Additional Senior Civil Judge at Visakhapatnam. The Suit O.S.No.57 of 2021 stands posted to **06-01-2022** for your appearance before the above said Hon'ble Court at **10.30 A.M.**, failing which, the matter will be decided exparte in your absence.

**(BY ORDER OF THE HON'BLE COURT)**

Visakhapatnam
Date : 13-12-2021

**N.H.AKBAR,**
**Advocate,**
**50-23-9, TPT Colony,**
Seethammadhara, VSP-13,
**cell No: 9440073219.**

# తిప్పల వంశీరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు
**- ఎంపీ విజయసాయిరెడ్డి**



గాజువాక (విజయభాను న్యూస్) : జీవీఎంసీ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు తిప్పల వంశీ రెడ్డికి వైకాపా జాతీయ కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఢిల్లీలో రాజ్యసభ సభ్యులు వి. విజయ సాయి రెడ్డి ఇంటి ఆవరణలో మంగళవారం జరిగిన ఈ వేడుకలో వైకాపా జాతీయ కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి పాల్గొని కేక్ ను కట్ చేసి తిప్పల వంశీ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. నిండు నూరేళ్ళ అష్టైశ్వర్యాలతో జీవించా లని, రాజ కీయంగా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. తిప్పల వంశీ రెడ్డి మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఎం పి విజయసాయి రెడ్డి సమక్షంలో పుట్టిన రోజు వేడుకను జరుపుకొని విజయసాయిరెడ్డి దీవెనలు పొందుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమరనాథ్, గాజువాక వైకపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, నాయకులు దొడ్డి కిరణ్ తదితరులు హాజయ్యారు.

# విజయభాను

## సంపాదకీయం

### యువతరంలో కొందరు ఊహాలోకంలో....

ఇప్పటి తరానికి- అంటే 2000 సంవత్సరం తర్వాత పుట్టినవాళ్లకు (పోస్ట్ మిలీనియం జనరేషన్‌కు) టెక్నాలజీ ప్రధాన సాధనం, ఆసక్తి. ఈ టెక్నాలజీ ఆధారిత పరికరాలతో పనిచేస్తుంటారు. ఆధునిక సౌకర్యాలు పొందుతుంటారు. ఇలా నిత్యజీవితంలో భాగమైన టెక్నాలజీతోనే వాళ్ల అనుబంధం పెనవేసుకుంటున్నది. ఏ ఫుడ్ ఏ హోటల్‌లో బాగుంటుందో ఆన్‌లైన్ రివ్యూలు చూసి తెప్పించుకుంటారు. ఎలాంటి బట్టలు కావాలన్నా, సినిమాలు చూడాలనుకున్నా, ప్రయాణాలు చేయాలనుకున్నా, డాక్టర్‌ను కలువాలనుకున్నా ప్రతిదానికీ ఆన్‌లైన్ మార్గమే పరిష్కారం. ఎలక్ట్రానిక్ టెక్నాలజీపైనే విస్తృతంగా ఆధారపడే 'ఇ- జనరేషన్' ఇది. మొబైల్ ఫోన్ ద్వారా కంఫర్ట్ జోన్‌ను ర్పరుచుకున్న తరం ఇతరత్రా కోల్పోతున్నదేమిటో అర్థం చేసుకోలేకపోతున్నది.

యువతరంలో కొందరు ఊహాలోకంలో విహరిస్తూ, సినిమాలు, రకరకాల మీడియాల ప్రభావాలకు లోనవుతూ ప్రేమ, పెండ్లి పేరిట జీవితాలను గందరగోళానికి గురిచేసుకుంటున్నారు. కాలేజీ చదువులప్పుడే తప్పనిసరిగా ప్రేమించాలి, లేకుంటే జీవితం వ్యర్థం అనుకుంటున్నారు. కొంతకాలానికే ప్రేమ విఫలమయిందంటూ ప్రాణాలు తీసుకుంటున్నారు. మరికొందరు ఎదుటివారిపై ప్రతీకార చర్యలకు దిగుతున్నారు. కొన్నిసార్లు తమ ప్రేమను తల్లిదండ్రులు అంగీకరించడంలేదని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వార్తలు తరచూ మీడియాలో కనిపిస్తున్నాయి. తాజాగా.. పెద్దపల్లి జిల్లాలో ఓ యువకుడు తన ప్రియురాలు చనిపోయిందని ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లో తన ప్రేమను నిరాకరించిందంటూ ఓ ఇంటర్ అమ్మాయిని యువకుడు పొడిచి చంపాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో తల్లిదండ్రులు తమ పెండ్లికి అంగీకరించడం లేదంటూ యువతీయువకుల జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఇలా అర్థాంతరంగా బతుకులను ముగించేస్తున్న ఘటనలు సమాజానికి ఆందోళనకరమైన పరిణామం. ఆధునిక శాస్త్ర సాంకేతికాభివృద్ధితో అద్భుత ప్రగతి సాధిస్తున్నట్టు ఒకవైపు భావిస్తుంటే, మరోవైపు మానవ జీవితంలో ఇలాంటి అపసవ్యతలు ఎందుకు సంభవిస్తున్నాయనేది విశ్లేషించుకోవాల్సిన అంశం.

ఈ తరానికి స్వతంత్రంగా ఉండాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. డామినేట్ చేస్తుంది. తమ కంఫర్ట్ జోన్‌కు ఇబ్బందికరమనుకుంటే ఎలాంటివారినైనా, ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించాలనుకుంటారు. తల్లిదండ్రులతో ఎక్కువగా కలిసి ఉండాలనే ఆలోచన ఉండదు. అలాగే బంధుమిత్రులు.. వాళ్లతో అనుబంధాల విషయంలోనూ భిన్నంగానే ప్రవర్తిస్తుంటారు. ఇలా ఒకవైపు ఏకపక్షంగా జీవించే లక్షణాలుండేవారికి, మరోవైపు కొన్ని సమస్యాత్మక పరిస్థితుల్లో దృఢంగా, ఆత్మవిశ్వాసంతో నిలదొక్కుకునే ట్కస్థైర్యం లోపించడం విచిత్రకరంగా అనిపిస్తుంది. వీటికి కారణాలను అన్వేషిస్తే- పెరుగుతున్న పోటీ, అవాస్తవిక జీవిత లక్ష్యాలు, ఒంటరితనానికి లోనుకావడం వంటి అంశాలని భావించవచ్చు. జీవన నైపుణ్యాలను తగినంతగా అలవరుచుకోలేనప్పుడు సమస్యలు వారిని భయపెడతాయి. ఇతరుల నుంచి సరయిన సహాయ సహకారాలు పొందకుండా రకరకాల ఆలోచనలతో నిర్ణయాలకు వస్తుంటారు. ఇప్పటి ఆధునికత ఆత్మనిబ్బరాన్ని కలిగించలేకపోతున్నది. 'ఇ- జనరేషన్'కు ఇంగితం లోపిస్తున్నది. దానిని సరిదిద్దాల్సి ఉన్నది. టీనేజ్, యువతీయువకులకు విపరీత ఆలోచనలు రావడానికి కారణాలను అనేక రకాలుగా విశ్లేషించుకోవచ్చు. పరిణతి లేకపోవడం, ఎమోషనల్‌గా తొం దరపడటం అనిపించినప్పటికీ వాటికీ పరిష్కారాలను పరిశీలించాలి. ఇంటిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబసభ్యులు, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, స్నేహితులు, బయట ఇరుగుపొరుగు.. వీరందరితో అనుబంధాలు కూడా కీలక ప్రభావం చూపుతాయని గమనించాలి. అలా పెరిగేవారిలో తొందరపాటు ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవడం తక్కువ. పలు సందర్భాల్లో సమస్యలకు పరిష్కార మార్గాలను పరిశీలించే స్వభావం అలవడుతుంది. తీవ్ర నిర్ణయాలకు వచ్చేవారి లక్షణాలను గమనిస్తే- వాళ్ల ప్రవర్తనలో విపరీత ధోరణులుంటాయి. మాట్లాడటం, నిద్రపోవడం, తినడంలో తేడాలను గమనించాలి. ఇవన్నీ అయితే ఎక్కువగా ఉంటాయి లేదా అసలు ఉండవు. మానసికంగా కుంగుబాటులో ఉంటారు. ఏడుస్తుంటారు. బిగుసుకుపోతారు. చూపుల్లో, చేతల్లో అశాంతి కనిపిస్తుంది. స్తబ్ధుగా లేదా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తారు.



నరసన్నపేట నియోజకవర్గం, సారవకోట మండలం, భద్రి గ్రామంలో గ్రామ దేవత అశిరితల్లి ఉత్సవ మూర్తి పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు ఈ కార్యక్రమంలో సారవకోట ఎంపీపీ కుర్మినాయుడు, మెండ చంద్ర శేఖర్, సుందర రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలి విద్యార్థి సంఘాలు




మధురవాడ (విజయభానున్యూస్) : నిర్లక్ష్యం వ్యవహరిస్తూ మరికావలస గురుకుల పాఠశాలలో చదువుతున్న గేదల నిర్మల మృతికి కారకుడైన ప్రధాన ఉపాధ్యాయుడు పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం (ఏ ఐ వై ఎఫ్) (ఏఐఎస్ఎఫ్ )ప్రతినిధుల బృందం పాఠశాలకు వెళ్లి పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్ మాట్లాడుతూ విజయనగరం జిల్లా గరివిడి ప్రాంతానికి చెందిన గేదెల నిర్మల అనే గిరిజన విద్యార్థిని స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ మారికవలస గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతుందని ఈనెల 8వ తేదీన తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ 10వ తేదీన మరణించిందని, పాఠశాలలో విద్యార్థికి సకాలంలో సరైన వైద్యం అందించకుండా, ప్రధాన ఉపాధ్యాయుడు లక్ష్మణరావు నిర్లక్ష్యంగా వ్యవహరించడం కారణంగా మంచి భవిష్యత్ ఉన్న విద్యార్థిని ప్రాణాలను బలిగొన్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అనేక వైద్య సదుపాయాలు ఉన్నా వైద్యం అందించకుండా మరింత ముదిరిన తర్వాత తల్లిదండ్రులకు అప్పగించి చేతులు దులుపుకొని నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ లక్ష్మణ రావు పై ప్రభుత్వం అధికార యంత్రాంగం తక్షణమే న్యాయ విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ,అలాగే మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అఖిల భారత యువజన సమాఖ్య (AIYF) అఖిల భారత విద్యార్థి సమాఖ్య (AISF) డిమాండ్ చేసారు. లేనిపక్షంలో మా పోరాటాన్ని న్యాయం జరిగే వరకు మరింత ఉధృతం చేస్తామని, జాతీయ ఎస్టీ కమిషన్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ను కలిసి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే లాగా చూస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు ,జి పనేంద్ర కుమార్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు వేమల కన్నబాబు ,వి .సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు జిల్లా అధికారులను మర్యాద పూర్వక కలయిక

**- పలువురు జిల్లా అధికారులను కలసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్**

మద్దిలపాలెం (విజయభాను న్యూస్) : ఎమ్మెల్సీ, వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున, జేసీ వేణుగోపాల్ రెడ్డిని, డిఆర్ఓ శ్రీనివాస్ మూర్తిని,ఆర్ డి ఓ కిషోర్ ను మర్యాద పూర్వకంగా కలసి శాలువా వేసి , బొకే అందజేశారు.కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, 15 వార్డ్ కార్పొరేటర్ శ్రీవిద్యా గిరిబాబు, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం విశాఖ జిల్లా సంక్షేమ సంఘం పెద్దలు, పలువురు అభిమానులు వంశి గారికి కలసి శుభాకాంక్షలు తెలిపారు.





## సమయం

### వేటగాడా ! వేషగాడా !

ఏ వ్యక్తియైనా,
బ్రతకడానికి
ఒక వేషం వేస్తాడు
రాజకీయనాయుకుడు
బ్రతకడానికి
అనేక వేషాలు వేస్తాడు
డూ... డూ బసవన్నను పట్టుకొని
గంగిరెద్ల వేషం
ఓట్లు రాబెట్టుకొనెందుకు
మాసిన గెడ్డాలు గీసే
వేషానికైనా రడీ అంటాడు
నాగలి బుజంపై వేస్తాడు
గాని దున్నలేడు కర్షకునిలా,
కార్మికుడుగా హోల్డర్ పడతాడు
గాని వెల్డింగ్ చేయలేడు
పాదయాత్రలు చేస్తాడు
గాని ఒక్క చెప్ప అరగదు
రాట్నం త్రిప్పతాడు
గాని దూది ఎకలేడు
వాడి మీద వీడి మీద
దూపాలు వేస్తాడు
వీడ్ని ఎంతమంది తిట్టిపోస్తుండ్రో!
ఐదు సంవత్సరాలలో దాచిన మూటలన్ని
నూకలులా విసిరి వలవేస్తాడు
అలాంటి మూటలు వందరెట్లు పొందవచ్చని
తరతరాలు తన సంతానానికి
కూర్చొని తినేలా తలపు చేస్తాడు
మాతృభూమిపై మమకారం ఉందంటాడు
స్విచ్ బ్యాంక్‌లలో డబ్బు దాచుకొంటాడు
ఋణమాఫీ చేస్తానంటాడు
ప్రజల సొమ్ము మాఫీ అంటూ
ఆత్మహత్యలకు గురిచేస్తాడు.

*రచన : ఎల్ సిద్దూ*

## పంచాంగం

| మాసం : మార్గశిర : తిథి : ద్వాదశి రా.2.31; అశ్విని ఉ.6.42; వ.సా5.06 ల 6.50. | బుధవారం 15-12-2021 |
|---|---|

a **మేషం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు.

b **వృషభం** : సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది.

c **మిథునం** : తఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

d **కర్కాటకం** : నూతన వ్యాపారాలు చేయువారి వ్యవహారాలు అనుకూలించును. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందు తుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది.

e **సింహం** : ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బిందువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు.

f **కన్య** : హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

g **తుల** : ప్రయాణాలలోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కానవస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

h **వృశ్చికం** : కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరవుతాయి. మీరు అనుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అనుకూలత.

i **ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించుకోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషించటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది.

j **మకరం** :వృత్తిపరమైన సమావేశాలకు అనుకూలం. లక్ష్యసాధనకు మీరే చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయసమకారం లభిస్తుంది

k **కుంభం** : రాజకీయ, సినీరంగ కళాకారులకు శుభప్రదం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు.

L **మీనం** : శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియ మైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి..



## సువర్ణముఖి నది తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు

సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతుర్రసముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మ్యం వ్రాసిన దూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది, పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకము లయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపొయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభిముఖులె% వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణకె%లాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది.నాలుగు దిక్కుల దేవుళ్ళు: గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూనాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది. ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్ధ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ

### సంకీర్తన

గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞాన ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు. కాళహస్తిలోని శివలింగం పంచ లింగాలలో వాయులింగంగా ప్రసిద్ధి చెందింది. (కంచి ఏకాంబరేశ్వరుడు పృఎథ్వీలిం గము, శ్రీరంగం వద్ద జంబుకేశ్వరుడు జలలిం గము, అరుణాచలంలో తేజోలింగము, చిదం బరంలో ఆకాశలింగము). స్వామి వాయుతత్వ రూపానికి నిదర్శనంగా గర్భగుడిలోని కుడివైపున ఉన్న రెండు దీపాలు ఎప్పుడూ చలిస్తూ ఉంటా యని చెబుతారు. రాహు కేతు క్షేత్రమని ప్రసిద్ధి పొందింది. పుత్ర శోకానికి గురైన వశిష్ట మహర్షికి పరమేశ్వరుడు పంచ ముఖ నాగలింగేశ్వరునిగా దర్శన మిచ్చాడట. ఈ నాగరూపమునే బ్రహ్మ దేవుడు కూడా అర్చిం చాడట. ఈ నాగరూపం కారణంగా ఈ క్షేత్రానికి రాహు కేతు క్షేత్రము అని పేరు వచ్చింది. సర్ప దోషము, రాహు కేతు గ్రహ దోషాలనుండి నివారణ కోసం ఈ స్వామిని పూజిస్తారు.

# ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ కార్యాలయం ప్రారంభం



పరవాడ (విజయభాను న్యూస్) : ఎన్టీపిసి సింహాద్రి గుర్తింపు సంఘం ఎన్టీపిసి మజ్దూర్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం అద్యక్షులు డా.జి.సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగింది. జాతీయ ఐఎన్ టియుసి అద్యక్షులు ఎన్టీపిసి సెంట్రల్ ఎన్ బిసి మెంబర్ జి.సంజీవరెడ్డి జెండా అవిష్కరణచేసి యూనియన్ ఆఫీసును ప్రారంభించారు. అడ్మిన్ బిల్డింగ్ నుండి సుమారు 100 మంది కార్మికులు ద్వీచక్ర వాహనాలు మరియు కార్లులో ఊరేగింపుగా వెళ్ళి సంజీవరెడ్డికి స్వాగతంపలికారు. యూనియన్ పిలుపు మేరకు వాడచీపురుపల్లి ఎంపిటిసి సభ్యులు బూసఅప్పలరాజు హజరైన్నారు.

అనంతరము సంజీవరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బిసి మెంబర్ బాబర్ షలీమ్ పాషా,జిల్లా అధ్యక్షులు మంత్రి రాజశేఖర్, జిల్లా ప్రదానకార్యదర్శి నాగభూషణ్, యూనియన్ అద్యక్ష,ప్రదాన కార్యదర్శిలు ఎమ్‌జెపి లెనిన్, బొండా భీమరాజు, ఎడిషనల్ ప్రదాన కార్యదర్శి గంగాధర్, కంట్రాక్ట్ కార్మికసంఘ అద్యక్షులు నీరూకొండ రామచంద్రరావు, మహిళ ప్రతినిధులు లక్ష్మి, ఇందిర ప్రియదర్శిని, హేమలత,రాధ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# 93 క్వింటాళ్ల బియ్యం వేలం

## - సిఎస్‌డిటి రాజ్యలక్ష్మి



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని ఏ. కొత్తపల్లి పంచాయితీ శివారు సంజీవిపురం గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 93.20క్వింటాళ్ల రైస్ ను ఇటీవలే సీజ్ చేసిన విషయం విధితమే అయితే మంగళ వారం స్థానిక సి ఎస్ డిటి వి.రాజ్యలక్ష్మి ఈ రైస్ ను వేలంపాట వేయగా దేవరాపల్లి గ్రామానికి చెందిన అల్లు దేముడునాయుడు, కిలో రూ..16 రూపాయల చొప్పున వేలం పాటలో ఈ రైస్ ను వేలం పాటలో కొనుగోలుచేసినట్లు ఆమె వెల్లడించారు.

# షిప్ ఎగ్జిబిషన్ ను సందర్శించిన మురళీకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కళాశాల అకాడమిక్ లో భాగంగా గోపాలపట్నం మురళీకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు హిందూస్తాన్ షిప్ యార్డ్ లో జరుగుతున్న షిప్ ఎక్సిబిషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా షిప్ యార్డ్ ప్రారంభం,సాధించిన విజయాలు మరియు ప్రస్తుత ప్రగతి పై అధికారులు విద్యార్థులకు వివరించారు.అనంతరం షిప్ లో అగ్నిప్రమాదాలపై ఫైర్ రెస్క్యూ సిబ్బంది నిర్వహించిన ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్శనలో విద్యార్థులు పలువిషయాల పై తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీ.నిరంజన్,డైరెక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కే.ఎస్.ఆర్ ప్రసాద్,ఏ ఓ రవీంద్ర,పీడీ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొని విద్యాదుల సందేహాలను తీర్చారు.

# ఘనంగా ఫాస్టర్స్ ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ ఆరిలోవ ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఫాస్టర్స్ ఫామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక ప్రార్ధనలు ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగ గురించి ఫాస్టర్ లు వివరించారు.వైసీపీ సీనియర్ నాయకుడు అక్కరమాని వెంకటరావు ముఖ్య అతిధిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసారు.సందర్భంగా అయన మాట్లాడుతూ క్రిస్మస్ అంటే శాంతికి చిహ్నమని,పాస్టర్ల మధ్య పండగను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పల నాయుడు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయమన్నారు. క్రైస్తవ సోదరులకు అన్నిరకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. క్రైస్తవులందరికీ అప్పల నాయుడు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రాజ్ కుమార్,వైసీపీ నాయకుడు మోహన్ తదితర నాయకులు, క్రైస్తవ భక్తులు హాజరయ్యారు.

# శ్రీ గీతాభవన్‌లో ఘనంగా శ్రీ పుష్పయాగం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పాతనగరం రాజప్పనాయుడు వీధిలోగల శ్రీ గీతాభవన్లో శ్రీ గీతాప్రచార సమితి వారి ఆధ్వర్యంలో గీతా జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళ ధ్వని వేద మంత్రోచ్చారణలతో సంపూర్ణ వేద పారాయణంతో 300 కేజీలు వివిధ రకాల పుష్పాలతో ఘనంగా శ్రీ పుష్పయాగం జరిగింది శ్రీకృష్ణార్జున సహిత విశ్వరూప భగవానుని పుష్పాలతో అభిషేకించి శ్రీ పుష్పయాగం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిన్మయ మిషన్ స్వామీజీ బ్రహ్మచారి వెంకట చైతన్య భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ భూమ్మీద జన్మించిన ప్రతి వ్యక్తి భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు చెప్పినట్టుగా తూచా తప్పకుండా నడుచుకోవాలన్నారు భగవద్గీతను ఎవరైతే ప్రతిఫలాపేక్ష లేకుండా నిరంతరం పారాయణ చేస్తారో వారికి భక్తి జ్ఞానము సంస్కారము కలగడమే కాకుండా అంతిమంగా మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు శ్రీ గీతాజయంతి ఆధ్యాత్మిక కార్య క్రమంలో వై కృష్ణ మూర్తి శ్రీ గీతా ప్రచార సమితి అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు ప్రధాన కార్యదర్శి జి వి ఆర్ ప్రసాద్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త ఎం వి రాజశేఖర్ ఉపాధ్యక్షులు పి జగన్ మోహన్ రావు కార్యదర్శి ఎం వనజాదేవి మహిళా ప్రతినిధి జి శ్రీ గీతాప్రచార సమితి మహిళ సభ్యులు భక్తులు పరిసర ప్రాంత వాసులు పాల్గొన్నారు.

# పంచాయతీ సమస్యల పరిష్కారమే లక్ష్యం



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) : పంచాయతీల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యమని జోగుంపేట సర్పంచ్ జువ్వల లక్ష్మి, ఎంపిటిసి జక్కు నాగమణి తెలిపారు. మంగళవారం మండలంలో జోగుంపేట గ్రామ సచివాలయం కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు. గ్రామంలో సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. పంచాయతీలో సమస్యలను దఫదఫాలుగా పరిష్కరిస్తామన్నారు. అనంతరం పంచాయతీలో ఉన్న సమస్యల కోసం చర్చించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘురామ్, సచివాయల సెక్రటరీ జగదీశ్వరి, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు జువ్వల దేముడు, గోలగాన అప్పారావు, పంచాడ నాగరాజు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గుండె జబ్బులపట్ల అప్రమత్తంగా ఉండాలి




ములగాడ (విజయభాను న్యూస్ ) : గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శంభూ దత్త అన్నారు. మల్కాపురం సెంట్ ఆన్స్ హస్పటల్ ఆధ్వర్యంలో సెయింట్ ఆన్స్ హాస్పటల్ ఆవరణ లో - గుండె వ్యాధుల పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభిస్తు - బిపి షుగర్ ఉన్నవారికి, స్థూలకాయం ఉన్నవారికి, ధూమపానం - గుట్కా, తదితర చెడు అలవాట్లు ఉన్నవారికి శారీరక శ్రమ తగినంత లేనివారికి గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువని అన్నారు. ఆయాసం, అలసట కనిపించినా, గుండెల్లో నొప్పి, తీవ్రమైన తలనొప్పి,చెమటలు పట్టడం మొదలగు లక్షణాలు కనబడినా వెంటనే వైద్యులను సంప్రదించాలని, ముఖ్యంగా బి.పి లను క్రమం తప్పకుండా పరీక్ష చేయించుకోవాలని అన్నారు. సుమారు 200 మందికి పైగా పాల్గొన్న ఈ వైద్యశిబిరంలో అవసరమైన వారికి పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు అనిల్ కుమార్ పాత్రో, డా.శంభం ఉత్త, డా. రజని, డాక్టర్ సుబ్బారావు సేవలను అందించారు.

ఈ కార్యక్రమంలో ఆస్పటల్ పరిపాలన విభాగం అధికారి సిస్టర్ బిన్సీ,సుపీరియర్ సిస్టర్ లీలమ్మ థాయిల్,నర్సింగ్ సూపరెండేంటు సిస్టర్ మెర్సి టామ్, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సిస్టర్ రెజి తామస్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జయిన్ మేరీ, ఫార్మసిస్ట్ సిస్టర్ కరోలిన్, జాతీయ సేవా పథకం అధికారిని ఇపీఎస్ భాగ్యలక్ష్మి,నర్సింగ్ సిబ్బంది, హాస్పటల్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినిలు, స్థానికులు పాల్గొన్నారు.

# అరకు భద్రాచలం కొత్త రైల్వేలైన్ ఏర్పాటు చేయండి

## పార్లమెంట్ సాక్షిగా కోరిన అరకు ఎంపీ మాధవి



పార్లమెంట్‌లో మాట్లాడుతున్న ఎంపీ మాధవి

కొయ్యూరు (విజయభాను న్యూస్) :దక్షిణ మధ్య రైల్వే డివిజన్‌లో పాడేరు మీదుగా అరకు-భద్రాచలం కొత్త రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర రైల్వే మంత్రిని మంగళవారం అరకుఎంపి గొడ్డేటి మాధవి కోరారు. అతి పాడవునా అరకు పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతి ఏడాది లక్షల మంది పర్యాటకులను ఆకర్షించే సహజసిద్ధ అందాలు ఉన్నాయని, ఇది దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోని విజయవాడ డివిజన్ పరిధిలోకి వస్తుందని, తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాచలంలో ఎంతో ప్రతిష్టగాంచిన సీతారాముల ఆలయం ఉందని, ఈ లైన్ కోసం సుదీర్ఘంగా 15 ఏళ్లుగా నుంచి పెండింగ్‌లో ఉందని లోక్ సభ ద్వారా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ప్రాజెక్టు సాకారమయ్యేలా సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించాలని కేంద్ర రైల్వే మంత్రిని కోరారు. ఇది ప్రత్యేకించి పర్యాటకులకు కనెక్టివిటీని పెంపొందించడంలో చాలా దోహదపడుతుందని, ఇది తన నియోజకవర్గమైన అరకులో రిజర్వ్‌డ్ నియోజకవర్గం అని, అలాగే సహజసిద్ధ ప్రకృతి సౌందర్యానికి ప్రసిద్ధి అని, తద్వారా తన నియోజకవర్గంలోని ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఎంపి వివరించారు.

## వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో

# ఈ నెల 17,18 తేదీల్లో ట్రేడ్ ఫెయిర్ ఉత్సవ్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ మహిళా విభగం అట్టడుగు వర్గాల కోసం ఒక వాణిజ్య ప్రదర్శనను నిర్వహిస్తోంది. ఇటీవల కోవిడ్ మహమ్మారి కారణంగా అందరి జీవితాల్లో కల్లోలం కలిగించింది మరియు కుటుంబాలను విచ్ఛిన్నం చేసింది. ప్రజలు ఉపాధి కోల్పోయి జీవనోపాధి కోల్పోగా, ఆర్థిక భద్రత ఆందోళన కలిగించే అంశంగా మారింది. నగరంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశాఖపట్నం జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ మహిళా విభాగం ఒక రకమైన ట్రేడ్ ఫెయిర్ ఉత్సవ్ ని ఈ నెల 17 మరియు 18 తేదీల్లో వుడా చిల్డ్రన్స్ ఎరీనాలో నిర్వహిస్తోంది. ఈ ప్రదర్శనలో వివిధ రకాల స్టాల్స్ ప్రదర్శనలో ఉంటాయి. వస్త్రాలు, ఆభరణాలు, ఫర్నీచర్, గృహాలంకరణ, ఇంట్లో తయారుచేసిన రుచికరమైన వంటకాలు, రాజస్థానీ వస్తువులు, క్రీడా పరికరాలు మొదలైన స్టాల్స్ రెండు రోజులూ ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంటాయి. 60 కంటే ఎక్కువ స్టాల్స్ ప్రదర్శించబడతాయి మరియు ఎగ్జిబిటర్లు దేశవ్యాప్తంగా రాయ పూర్, ముంబై, కోల్ కత్తా విజయవాడ, గుంటూరు, మొదలైన పట్టణాల నుండి వస్తారు. ఈ కార్యక్రమానికి జివిఎంసి కమిషనర్ జి లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీమతి స్మృతే భాటియా, మిసెస్ ఇండియా 2019-20, యువ జర్నలిస్టు శ్రీమతి రేష్మా జైన్ మరియు ఇతర ప్రముఖ మహిళలు హజరు కానున్నారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ వైజాగ్ చాప్టర్ మహిళా విభాగం ఛైర్పర్సన్ పింకీ భన్సాలీ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమం వెనుక ఉన్న ఉద్దేశ్యం విశాఖపట్నంలోని మహిళా సాధికారత మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల అభ్యున్నతి కొరకని అన్నారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ అనేది వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, నాలెడ్జ్ వర్కర్లు మరియు నిపుణులతో కూడిన ప్రపంచవ్యాప్త సంస్థ, ఇది నైతిక వ్యాపార పద్ధతుల కీర్తిని ప్రతిబింబిస్తుంది.

# గ్రామాల్లోని జిరో బ్యాలెన్స్ ఖాతాలు తెరవచ్చు

మాకవరపాలెం (విజయభాను న్యూస్) : జిరో బ్యాలెన్స్ ఖాతాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాచపల్లి ఏపిజివిబి బ్రాంచ్ మేనేజర్ మోహన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గతంలోలా తమ బ్యాంకులో ఖాతా తెరుచుకునేందుకు బ్యాంక్ వద్దకు రానసరం లేదన్నారు. గ్రామంలోనే తమ సిబ్బంది ద్వారా డిజిటల్ అకౌంట్లను తెరచి అందజేస్తామన్నారు.

# శ్రీ సత్యదేవుని బంగారం కిరీటము నకు రూ.10,00,000/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి బంగారం కిరీటము నకు చెన్నై వాస్తవ్యము పి.యస్.కుమార గురుపవన్ శ్రీమతి శాంతి దంపతులు రూ.10,00,000/- విరాళమును దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కు అందజేశారు.ఈ సందర్భంగా దాతలను ఈవో త్రినాధరావు అభినందించారు.

# హిందీ పరీక్షలు ఫీజులు ఈనెల 30 వరకు వ్యవధి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : దక్షణ భారత హిందీ ప్రచార సభ చెన్నై వారు నిర్వహించే హిందీ పరీక్షలకు ఫీజులు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 30వరకు వ్యవధి ఉందనీ ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె. ఎస్. ఆర్ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. హిందీ నేర్చుకోవాలనుకునే యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఏఏ ప్రతీ ఆదివారం కానీ సెలవు రోజుల లో కానీ స్థానిక పండిట్ నెహ్రూ నగరపాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు.అదేవిధంగా తగరపువలస ప్రాంతంలో ఎవరైనా విద్యార్థులు ఉన్నట్లయితే ఆయొక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో ప్రారంభం ముందు గానీ అయిన తరువాత గానీ ఆ పాఠశాల ప్రాంగణంలో వారానికి మూడు రోజులు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 50మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఆ పాఠశాల ప్రాంగణంలో నే పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షలు వచ్చే ఏడాది పిబ్రవరి లో రెండవ శనివారం, ఆదివారం నిర్వహించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 8985647419 లో సంప్రదించాలని ఆయన కోరారు.

# విశాఖ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని జీవీఎంసీ కార్పొరేటర్ కందులనగరాజు అన్నారు. మంగళవారం అయన కార్యాలయంలో జీవీఎంసీ పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలమేరకు విశాఖను అతిసుందరంగా, పర్యావరణ రహిత నగరం గా తీర్చి దిద్దే దిశగా జీవీఎంసీ యంత్రాంగం చేపడుతున్న స్వచ్ఛ విశాఖ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు.తన జన్మదినం సందర్భంగా చేపట్టిన పదివేల మహిళలకు చీరల పంపిణీ కొనసాగుతోందని తెలిపారు.తమ వార్డు ను ఆదర్శవార్డుగా తీర్చిదిద్దటానికి జీవీఎంసీ మేయర్,కమిషనర్, అధికారుల సహకారంతో తీవ్రంగా కృషిచేస్తున్నామని నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.మోహన లక్ష్మీపీ.రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రేవళ్ల గ్రామంలో నీటి సమస్యకు పరిష్కారం చూపిన ఎంపీపీ రమేష్



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం రేవళ్ల గ్రామంలో సుమారు 10 రోజుల నుంచి మంచినీటి మోటారు పాడవటంతో గ్రామస్థులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్ తక్షణమే స్థానిక పంచాయతీ కార్యదర్శి రామగోవింద్‌తో మాట్లాడి కొత్త సబ్ మెర్సిబుల్ వాటర్ మోటారు, కొత్త ప్యానల్ బోర్డు వేయడంతో గ్రామస్థులకు తాగునీరు విడుదల చేసి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా రేవళ్ల గ్రామస్థులు ఎంపిపికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు సర్వసభ్య సమావేశం



ఎంపిడిఒ అరుణశ్రీ

మాకవరపాలెం (విజయ భాను న్యూస్) : ఈ నెల 15న మాకవర పాలెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గల వెలుగు సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వ హించడం జ ం గ ు త ం ద ని మాకవరపాలెం ఎంపిడిఒ అరుణశ్రీ తెలిపారు.
ఈ సందర్భంగా ...
ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సదరు సర్వసభ్య సమావేశంనకు హాజరు కావాలని కోరారు.

## సత్యదేవుడికి వెండి పళ్లెము, పుణ్యాహవాచనం పాత్రలు బహుకరణ



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారికి దేవ స్థానంలో వ్రత పురోహితులుగా పని చేస్తున్న చామర్తి.జగ్గారావు, నాగాభట్ల. వీరభద్ర శర్మ డ్యూటీ సభ్యులు శ్రీ సత్యదేవుని కళ్యాణానికి ఉపయోగిం చుటకు ఒక కేజీ వెండి పళ్లెము మరియు పుణ్యాహవాచనము పాత్రలను మంగళవారం దేవస్థానం కార్యనిర్వహణా ధికారి వేంద్ర.త్రినాధరావు కు అంద జేశారు.ఈ కార్యక్రమంలో రాయప్రోలు. పెద్ద, పాలంకి నాగేంద్ర అల్లంరాజుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడకి భవానీలు పాదయాత్ర

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : జివియంసి రెండవ వార్డ్ చిల్లపేట గ్రామంలో శ్రీ శ్రీ దుర్గా భవాని దీక్ష పీఠం చిల్ల.సాయి రెడ్డి,చిల్ల.వెంకటేష్ రెడ్డి మరియుచిట్టి ముగ్గురు భవానీలు 41వ రోజులు దీక్ష పూర్తి చేసుకొని మంగళవారం చిల్లపేట నుండి విజయ వాడ ఇంద్రకిలాద్రి పై వెలిసిన కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి కాలనడక ద్వారా భవానిలు భయలు దేరారు. ఈ పాదయాత్రను చిల్లపేట గురు భవాని, చిల్ల.సూరి నరసయ్య రెడ్డి మరియు వైసిపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బింగి. హరికిరణ్ రెడ్డి ప్రారంభించారు.

ఈ కార్య క్రమంలో చిల్లపేట దీక్ష పీఠం భవానిలు సరగడ.అప్పలనరసయ్య రెడ్డి, సరగడ.శేఖర్ రెడ్డి,బాకీ.సాయి రెడ్డి,నగిరెడ్ల.గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శబరిమలై అయ్యప్ప సన్నిధానంలో అవంతీ



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : కేరళ రాష్ట్రంలోని శబరిమలై అయ్యప్ప సన్నిధానంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మంగళవారం ఉదయం ట్రావెన్ కోర్ అధికారులు మంత్రికి స్వాగతం పలికి అయ్యప్పస్వామి దర్శనం కల్పించారు. శబరిమలై అయ్యప్ప సన్నిధానం మేల్ శాంతి పరమేశ్వరన్ నంబూద్రి ఆశీర్వాదం తీసుకున్నారు. మంత్రితో పాటు అవంతీ విద్యా సంస్థల మేనేజింగ్ డైరక్టర్ శ్రవణ్ కుమార్ ఉన్నారు.

## కార్యదర్శిలుకు సమీక్ష సమావేశం నిర్వహణ

### ముఖ్య అతిథిగా డిఎల్‌పిఒ కొండలరావు హాజరు



పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలపరిషత్ కార్యలయంలోమండల పంచాయితీ కార్యదర్శిలుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పై డివిజనల్ పంచాయతీ అధికారి కొండలరావు పరవాడ మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం పంచాయతీ కార్యదర్శులకు జెయస్ యస్ , ఇంటిపన్నుల వసూలు, ఎల్ ఈడీ లైటులు నిర్వహణ మీద సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పరవాడ ఇంచార్జి ఎమ్ పిడిఒ పద్మజ, పెద ముషిడివాడ కార్యదర్శి ప్రసన్నకుమార్, కలపాక కార్యదర్శి సుభాష్, చీపురుపల్లి కార్యదర్శి మురళీ ధర్ పట్నాయక్, బొద్దపువాని పాలెం కార్యదర్శి మల్లిఖారునరావు, నాయుడుపాలెం కార్యదర్శి రమేష్, గొర్లివానిపాలెం కార్య దర్శి త్రినాధ్, పరవాడ కార్య దర్శి అచ్యుతరావు, తాణాం కార్యదర్శి వరలక్ష్మి తథితర్లు పాల్గోన్నారు.

## నేను సైతం ఛారిటబుల్ ఫాండేషన్ కార్యాలయం ప్రారంభం





కొయ్యూరు (విజయభాను న్యూస్) : నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తరణ చేయాలనే ఆలోచనతో మంగళవారం ఏజెన్సీ ముఖద్వారమైన నర్సీపట్నంలో కార్యాలయాన్ని ప్రారంభించినట్టు వ్యవస్థాపకులు శివప్రసాద్ అన్నారు. కార్యాలయం ప్రారంభానికి ముఖ్య అతిథులుగాప్రభ క్రికెట్ అకాడమీ డైరెక్టర్ తాటి ప్రభాకర్, ప్రముఖ వ్యాపారవేత్త ఈవివి.రమణరాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ నిస్వార్ధంగా ప్రజాసేవలో నిమగ్నమైన నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివ ప్రసాద్‌కి ఆ భగవంతుడు మరింత శక్తి మరియు ధైర్యం ఇవ్వాలని కోరారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఎవరికైనా సేవ చేయడానికి నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఎప్పుడు నిస్వార్ధంగా ముందుంటుందని తెలిపారు. అనంతరం ఓ వికలాంగుడికి ట్రై సైకిల్, చేతికర్రను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పంచడా శ్రీరామ్‌మూర్తి, కొరుప్రోలు పృధ్వీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ భాష వాలంటీర్లను ప్రభుత్వం తక్షణమే రెన్యువల్ చేయాలి

### జనసేన ఎక్స్ ఎంపీటీసీ సాయిబాబా దురియా

అరకులోయ (విజయభాను న్యూస్) : అరకు నియోజకవర్గం ఆదివాసి విద్య అభివృద్ధి కోసం నియమించిన ఆదివాసి భాష విద్య వాలంటీర్లను ప్రభుత్వం తక్షణమే రెన్యువల్ చేయాలని జనసేన పార్టీ ఎక్స్ ఎం పి టి సి సాయి బాబా, దురియా, సన్యాసిరావు, తదితరులతో మంగళవారం సమావేశమయ్యారు,ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఏజెన్సీలో మాతృ భాష లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబోధనకుగాను ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చాయని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నేటికి ఆదివాసి భాష విద్య వాలంటీర్లను రెన్యువల్ చేయకపోవడంతో ఒకపక్క ఆదివాసి విద్యార్థినీ విద్యార్థులు విద్యకు ఆమడ దూరంలో ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుందని, మరోపక్క ఆదివాసి భాష వాలంటీర్లు రెన్యువల్ కాకపోవడంతో కుటుంబ పోషణ లేక తల్లడిల్లే పరిస్థితి ఎదుర్కొంటున్నారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుంది,

ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, సిఆర్‌టి లను రెన్యువల్ చేయకుండా ఉండడం వలన ప్రాథమిక పాఠశాల లోని సుమారు నాలుగు వేల మంది చిన్నారులు విద్యకు దూరం అవుతున్నారని, విద్యార్థులకు ప్రాథమిక విద్య పునాది అనే విషయాన్ని ప్రభుత్వం విస్మరించిందని, ఇటువంటి ధోరణి ప్రభుత్వం విడనాడాలని ప్రభుత్వానికి సూచించారు, ఆదివాసి భాష విద్య వాలంటీర్లు పాడేరు ఐటీడీఏ ప్రాంగణంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు కూడా అనిపించలేదా అని ఈ సందర్భంగా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు, ఇప్పటికైనా ప్రభుత్వమా



మీ కళ్ళు తెరవండి ఆదివాసి భాష విద్య వాలంటీర్ల సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రండి అని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో సరైన సమయంలో మీకు బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించారు.

ఆదివాసి భాష విద్య వాలంటీర్లను పాడేరు ఐటిడిఎ లో ప్రాంగణంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు జనసేన పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసైనికులు, ఆటో యూనియన్ నాయకులు, కొండలరావు, తులసి రామ్, సింహాద్రి, రాజ్ కుమార్, అప్పన్న, బాబురావు, అప్పారావు, రఘువరన్, తదితరులు పాల్గొన్నారు

## మనస్థాపానికి గురై వివాహిత ఆత్మహత్య



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : పెళ్లయిన ఏడాదిలోపే వివాహిత ఆత్మహత్యకు పాల్పడడం మండలంలోని అందరి హృదయాలను కలచివేసింది. దేవరాపల్లి మండల కేంద్రానికి చెందిన నీలం ఆదినారాయణ ను అనంతగిరి మండలం పినకోట పంచాయతీ ఆర్మన్ గరువు కు చెందిన డిగ్రబోయిన గంగమ్మ పెద్దలను మెప్పించి ప్రేమ వివాహం చేసుకొని ఆనందంగా గడుపుతున్న ఈ ప్రేమజంట కు కుటుంబ ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. పట్నం పోయి ఇద్దరము కష్టపడి చెరో రూపాయి సంపాదించి హాయిగా బ్రతుకుదామని భార్య తెలపడంతో దీనికి భర్త ఆదినారాయణ అంగీకరించకపోవడంతో గంగమ్మ తీవ్ర మనస్థాపానికి గురై ఇంటిలో ఉన్న మలేరియా మాత్రలను కలిపి ఒక్కసారిగా మించడంతో ఒక్కసారిగా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వెంటనే స్పందించిన కుటుంబీకులు కె.కోటపాడు సిహెచ్‌సి కి తరలిస్తుండగా మార్గం మధ్యలో గంగమ్మ ప్రాణాలు విడిచింది.

ఈ విషయమై గంగమ్మ సోదరి పైడితల్లమ్మ చెప్పిన వివరాల మేరకు స్థానిక ఎస్ఐ పి. సింహాచలం కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి అనంతరం చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

## తెలుగుదేశం ఆత్మగౌరవసభ





అరకులోయ (విజయభాను న్యూస్) : నియోజకవర్గం లోని డుంబ్రిగుడ మండలం అర్మ పంచాయతి అడ్డీ గుడ గ్రామంలో.మంగళవారం స్థానిక ఎంపిటిసి ఎం స్వామి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ ఆత్మ గౌరవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికుముఖ్య అతిథిగా హాజరైన అరకు పార్లమెంట్ కోశాధికారి వంతాల నాగేశ్వరావు. మాట్లాడుతూగ్రామాలలో ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ అన్నారు.

ఈకార్యక్రంలో మండల పార్టీ అధ్యక్షుడు తుడుము సుబ్బారావు.మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గొల్లోరి ప్రసాద్ మాజి భ్యంకు చైర్మన్ భాస్కర్ రావు మాజీ సర్పంచ్ మోడ్నో శకేరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిసిఎస్ ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి గెలుపు

- ఎం.వి.ఆర్ మూర్తి ని సన్మానించి ఊరేగించిన ఐక్యవేదిక నాయకులు
- ఎంప్లాయిస్ యూనియన్, వైఎస్ఆర్‌సిపి, దళిత సంఘాలు విజయోత్సాహంతో ర్యాలీ

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) (విజయభాను న్యూస్) : పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ లో సిసిఎస్ ఎన్నికలకు సంబంధించి ఎంప్లాయిస్ యూనియన్ తో పాటు వై ఎస్ ఆర్ సి పి, దళిత సంఘాలు ఐక్యంగా పోటీలో ఉంచిన ఎం.వి.ఆర్ మూర్తి 36 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ గెలుపు ఎన్ఎంయు కి చెంపపెట్టు గా వారు పేర్కొన్నారు. 15 ఏళ్ల తర్వాత భారీ మెజారిటీతో నర్సీపట్నంలో గెలుపొందడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ రజాక్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు అనంతరం మూర్తి ని ర్యాలీగా ఊరేగించారు.



## సంపూర్ణ పోషణతో గర్భవతులకు మెరుగైన ఆరోగ్యం

### సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు

అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలని సంపూర్ణ పోషణ పథకం అమలు చేస్తుందని సర్పంచ్ కూండ్రపు విమలానాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన అచ్యుతాపురం అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ గర్భిణీలు , బాలింతలకు సంపూర్ణ పోషకాహారన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ పోషకాహారన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు, అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.



# ఐక్య ఉద్యమాలే ఆదర్శంగా ఉక్కు ఉద్యమం



గాజువాక : (విజయభాను న్యూస్ ): విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 306వ రోజుకు చేరుకున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్న ఈ రిలే నిరాహార దీక్షలనిద్దేశించి విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు వై టి దాస్, వి ప్రసాద్ మాట్లాడుతూ ఐక్య ఉద్యమాలే ఆదర్శం అన్న రైతు ఉద్యమం నిరూపించిందని వారన్నారు. దేశంలోని వేతన బోర్డులకు మూలం స్టీల్ కర్మాగారంలో ఏర్పడిన వేతన బోర్డులే ఆదర్శంగా నిలిచాయని వారు గుర్తు చేశారు. తరువాత పరిణామాలలో లాభనష్టాల ప్రాతిపదికన ప్రభుత్వాలు వేతనాలపై ఆంక్షలు విధించడం జరిగిందని వారు వివరించారు. దీనిపై కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు జరుగుతున్నాయని వారన్నారు. తద్వారా మెరుగైన వేతనాలు పొందుతున్నప్పటికీ నేటికీ ప్రభుత్వాలు, యాజమాన్యం కార్మిక సంఘాల మధ్య అనైక్యతను సృష్టిస్తూ వేతనాలపై అనేక ఆంక్షలను పెడుతున్నదన్నారు. దీనికి వ్యతిరేకంగా మరిన్ని ఐక్య ఉద్యమాలు జరగవలసిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కానీ నేడు ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు వారికి అప్పగిస్తున్నదని వివరించారు. నేడు దానికి వ్యతిరేకంగా విశాఖ ఉక్కు కర్మాగారం లో "విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ" ఏర్పడి ఐక్య ఉద్యమాలను గడచిన 300 రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తూనే అనేక కార్యక్రమాలతో ఐక్యంగా ప్రభుత్వానికి తమ వ్యతిరేకతను తెలియజేశామని స్పష్టం చేశారు. చట్టసభల్లో వ్యతిరేకించడానికి బిజెపి ఏతర రాజకీయ పక్షాలను ఐక్యం చేస్తూ ప్రతిఘటిస్తూన్నామని, అది మరింత వేగం పుంజుకోవడానికి స్టీల్ కార్మికవర్గం సమరశీల పోరాటానికి సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.

ఈ దీక్షా శిబిరంలో ఉక్కు కర్మాగారానికి చెందిన ప్రతినిధులు వి మురళి, డి సత్యనారాయణ, ఏ.డి.ప్రసాద్, భాష, వెంకటేశ్వర్లు, సయ్యద్, డి చంద్రమోహన్, శ్రీనివాస్ తదితరులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో అసలు సమస్యలు ప్రక్కదోవ..!

- వైసీపీ సర్కార్ పై మండల టీడీపీ అధ్యక్షుడు ధ్వజం
- ఆంధ్రజ్యోతి ఎండీ పై కేసు అప్రజాస్వామికమని వ్యాఖ్య



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అవినీతి అక్రమాలను వెలుగులోకి తీస్తున్న ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ పై అక్రమ కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని దేవరాపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ప్రభుత్వ వైఖరిపై ఘాటుగా విమర్శించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఓ టి ఎస్ పై ప్రజల్లో వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో దీన్ని పక్కదారి పట్టించడానికి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అవినీతి జరిగిందని స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్గా ఉన్న మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీనారాయణ ఇంటిపై సీబీసీఐడీ అధికారులు దాడులు చేయించడం అతనిని రోజంతా వేధిస్తుండడంతో విషయం తెలుసుకొని పరామర్శించడానికి వెళ్ళిన రాధాకృష్ణపై అమరావతి మంగళగిరి లో కేసు నమోదు చేసి తెలంగాణ ప్రభుత్వానికి విచారణ చేయమని సిఐడి అధికారులు కోరడం వింతగా ఉందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ఈ రెండున్నరేళ్ళలో హైకోర్టులో ఎన్ని మొట్టికాయలు పడిన ఏవో నూతన జీవోలు విడుదల చేయడం అవి కోర్టు కొట్టేయడం ఒక పరిహాసంగా సాగిందని దీని ద్వారా ప్రజాధనాన్ని భారీగా ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందన్నారు. ప్రభుత్వానికి కోర్టు ఎన్ని మార్లు మొట్టివేసిన బుద్ధి రాకపోవడం శోచనీయం అన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేకే వాటన్నిటినీ పక్కదోవ పట్టించడానికి ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణ పై అక్రమ కేసు బనాయించడం ప్రజలు గమనిస్తున్నారని ప్రజల వ్యతిరేకత ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు.

# ఘనంగా గీతా జయంతి వేడుక

- ప్రతి ఇంట.. ప్రతి చోట..ప్రతి నోట.. ప్రతి క్షణం "భగవద్గీత" పారాయణ జరగాలి



గాజువాక : (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 87వ వార్డ్ పరిధి గణేష్ నగర్ లో "శ్రీ సద్గురు సదన్ ఆధ్యాత్మిక సాధనా కేంద్రం", "సద్గురు చారిటబుల్ ట్రస్ట్" లో బ్రహ్మశ్రీ భాస్కర భట్ల సత్య ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో గీతా జయంతి కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.

మహామహిమాన్వితమైన "భగవద్గీత" భగవానుడైన శ్రీ కృష్ణుడు అర్జునునకు ఉపదేశించగా వినిన సంజయుడు ధృతరాష్ట్రునికి తెల్పిన విషయాన్ని త్రిమూర్తిస్వరూపుడు భగవాన్ వ్యాసమహర్షి ఈ రోజున లోకానికి అందించారు. అప్పటినుండి ఈ రోజును గీతాజయంతి గా లోకమున ప్రసిద్ధి చెందినది. అటువంటి భగవద్గీత ముఖ్యంగా కలియుగంలో, ప్రతి ఇంట, ప్రతి చోట, ప్రతి నోట, ప్రతి క్షణం పారాయణ జరగాలని, గురుతుల్యులు బ్రహ్మశ్రీ భాస్కరభట్ల సత్యప్రసాద్ శర్మ సత్సంకల్పం. అందులోభాగంగా ఉదయం సుప్రభాత సేవ, గణపతి పూజ, గోపుజా, రుద్రాభిషేకం, భగవద్గీత పారాయణ జరిగింది.

ఈ కార్యక్రమంలో గాజువాక శాసన సభ్యులు గౌరవనీయులు, తిప్పల నాగిరెడ్డి , వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రగడ వేణుబాబు, 87 వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, కోమటి శ్రీనివాస్ దర్మ పత్ని కోమటి రమాదేవి , సీపాన రమేష్ బాబు, లక్ష్మీ జోగారావు , లాభాల దుర్గాప్రసాద్, కణితి నాగేశ్వరావు, బోండా గోవిందరాజులు కాలనీ వాసులు, భక్తులు మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# బంగారు భవిషత్తుకు విద్యార్థి దశ చాలా ముఖ్యమైనది

- వెస్ట్ బెంగాల్ డీజీపీ బి.ఎన్.రమేష్



మధురవాడ : విద్యతో పాటు క్రీడ రంగాల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉన్నత స్థానాలు అదిహారించాలని వెస్ట్ బెంగాల్ డీజీపీ డాక్టర్ బి ఎన్ రమేష్ ఐపీస్ ఆకాంక్షించారు. మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి చంద్రంపాలెం ఉన్నత పాఠశాలను అయన మంగళవారం సందర్శించారు, ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన జీవితానికి విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని అన్నారు. దేశంలోనే అత్యధిక విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న పాఠశాల అని అభివర్ణించారు అలాగే క్రీడల్లో జాతీయ,రాష్ట్ర స్థాయి పోటీల్లో తమసత్తాను చాటి పతాకాలను సాధించిన విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పి టి.ఎస్.ఆర్ ప్రసాద్,దివాకర్ అడిషనల్ ఎస్పీ, జిల్లాబాస్కెట్ బాల్ సంఘం అధ్యక్షులు సునీల్ మహంతి,ప్రముఖపారిశ్రామిక వేత్త వి.హనుమంతరావు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎం.రాజబాబు, ఉపాధ్యాయాలు తదితరులు పాల్గొన్నారు.

# 46వవార్డు లో సమస్యలపై పోరుబాట

- జివిఎంసి డిప్యూటిమేయర్ కటుమూరి సతీష్ పర్యటన



*తాటిచెట్ల పాలెం(విజయభాను న్యూస్) : విశాఖ ఉత్తరనియోజకవర్గం 46వ వార్డు లో జీవీఎంసీ డిప్యూటీ మేయర్-2 కటుమూరి సతీష్ ప్రజలు సమస్యలపై పర్యటనలో భాగంగా మంగళవారం లక్ష్మినగర్ ,కస్తురినగర్ ఏరియాలో డ్రైనేజ్ ,కాలువలు,రోడ్లు ,దగ్గరవుండీ పరిశిలించి వేంటనే అదికారులతో మట్లడాలి త్వరగతిన పనూలు చెప్పట్టతారని హమి ఇచ్చారు ప్రజలు కుడ మి పరిశ్రాల ప్రాంతలు పరిశుభ్రం చేయమని ,వుంచమని చెప్పారు దగ్గరవుండి పరిశీలించారు ప్రజలకు ఇబ్బందికలకుండ చుడలని చేప్పారు.*

*ఈ కార్యక్రమంలో టాచిన్ ప్లానింగ్ సెక్రటర్సీ, వార్డు ఆర్ పిలు వార్డు అక్కడున్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.*

# చైనాలో ఒమిక్రాన్ కలవరం

బీజింగ్: కరోనా మహమ్మారి పుట్టిన చైనాలో ఒమిక్రాన్ రెండోకేసు నమోదైంది. 67 ఏళ్ల వ్యక్తికి ఈ కొత్త వేరియంట్ సోకినట్టు చైనా అధికారిక మీడియా మంగళవారం తెలిపింది. నవంబర్ 27న విదేశాల నుంచి గ్వాంగ్జౌ వచ్చిన సదరు వ్యక్తికి తొలుత పరీక్షలు చేయగా నెగెటివ్ వచ్చిందని, రెండు వారాల క్వారంటైన్ అనంతరం పరీక్షలు చేయగా పాజిటివ్గా నిర్ధారణ అయిందని తెలిపింది. ఆ ఫలితాలను మరింత లోతుగా అధ్యయనం చేయగా ఒమిక్రాన్గా తేలిందని చైనా మీడియా వెల్లడించింది. ఇప్పటికే డెల్టా ప్రభావంతో వణికిపోతున్న చైనాలో తాజాగా ఒమిక్రాన్ కేసులు వెలుగు చూడడం అధికార వర్గాలను కలవరపెడుతోంది. సోమవారం తొలి కేసు చైనాలో సోమవారం తొలి ఒమిక్రాన్ కేసు నమోదైంది. టియాంజిన్ నగరంలో ఒమిక్రాన్ కేసు వెలుగు చూసినట్టు అక్కడి అధికారులు వెల్లడించారు. యూరప్ నుంచి వచ్చిన ఓ వ్యక్తిలో ఈ వేరియంట్ను గుర్తించినట్లు ప్రకటించారు. అయితే, ఆ వ్యక్తి ఏ దేశానికి చెందినవాడు అనే వివరాలు మాత్రం వెల్లడించలేదు. ఆయనలో ఎటువంటి లక్షణాలూ లేవని, ప్రస్తుతం ఆయన్ను ఐసోలేషన్లో ఉంచి పరీక్షిస్తున్నామని చైనా అధికారులు తెలిపారు.

# రెండో విడత నాడు నేడులో పెద గంట్యాడకు పాఠశాలలకు ప్రాధాన్యత కల్పించండి

- సీఆర్పీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న నాడు నేడు పథకంలో భాగంగా పెద గంట్యాడ మండలానికి ఆనుకుని ఉన్న వివిధ ప్రభుత్వ ప్రైమరీ, హైస్కూళ్లలో పునర్నిర్మాణానికి,మరమ్మతులకు అధిక ప్రాధాన్యత కల్పించాలని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం కోరారు. మంగళవారం గాజువాక సీఆర్పీఎఫ్ కన్వీనర్ రౌతు గోవింద్ నేతృత్వంలో ఫోరం సభ్యులు పెద గంట్యాడ లోని వివిధ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం నడుపూరు ఆర్.హెచ్.సి.3 మండల పరిషత్ పాఠశాలకు చేరుకొని అక్కడి విద్యార్థులతో మాట్లాడారు,భవనం నాణ్యత ప్రమాణం తగ్గుతుండటంతో పెచ్చులూడి పిల్లలకు ఏ క్షణమైనా ఇబ్బందికర పరిస్థితులే కాకుండా ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వస్తుందేమోనన్న ఆందోళనను విద్యార్థులు వ్యక్తం చేశారు. అనంతరం ఫోరం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గొండు సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా తమ ఫోరం సభ్యులు ఈ మండలంలోని వివిధ పాడు బడిన,నాణ్యతా ప్రమాణాలు సన్నగిల్లుతున్న పాఠశాల భవనాలు పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి,స్థానిక ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకు తెలుతున్నామని అన్నారు,త్వరలో ప్రారంభించనున్న నాడు నేడు పథకంలో పెద గంట్యాడ మండలంలోని అధిక ప్రాధాన్యతను కల్పించాలనే బలమైన వాదనను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి,విద్యాశాఖ మంత్రి ఆదిమూలం సురేష్,విద్యాశాఖ కమీషనర్,ప్రిన్సిపల్ సెక్రటరీలకు దృష్టికి తక్షణమే తీసుకువెళ్ల నున్నట్టు చెప్పారు,ప్రభుత్వం తమ వాదనను ప్రత్యేక దృష్టితో నెరవేరుస్తుందన్న ఆశాభావంతో ఉన్నామని అన్నారు. ఫోరం గాజువాక కన్వీనర్ రౌతు గోవింద్ మాట్లాడుతూ తమ దృష్టికి వస్తున్న బాలల హక్కుల విఘాతం కల్గించే వ్యక్తులపై తాము పోరాటాలు నిర్విరామంగా చేస్తూనే ఉంటామని అన్నారు,నిర్ణీత కాలం చెల్లిన అంగన్వాడీ కేంద్రాలను నాడు నేడు పథకంలో చేర్చి వాటికి నూతన జవసత్వాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం విశాఖ నగర శాఖ కన్వీనర్ కె.ఎల్లయ్య,గాజువాక కో.కన్వీనర్ బొడ్డేపల్లి సంతోష్,ప్రధాన కార్యదర్శి సనపల ఢిల్లీశ్వర రావు,కార్యదర్శులు సౌజన్య, జ్యోతి రెడ్డి,విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అలిపిరి శ్రీవారి పాదాల చెంత ముగిసిన అమరావతి రైతుల మహాపాదయాత్ర



తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలని రాజధాని రైతులు, మహిళలు చేపట్టిన మహాపాదయాత్ర నేటితో ముగిసింది. అలిపిరి శ్రీవారి పాదాల చెంతకు పాదయాత్ర ప్రచార రథం చేరగానే 108 కొబ్బరికాయలు కొట్టి జేఏసీ ప్రతినిధులు పాదయాత్రకు ముగింపు పలికారు. స్థానికులు గుమ్మడికాయలతో దిష్టితీసి మంగళహారతులు పట్టారు. రైతుల గోవింద నామస్మరణతో అలిపిరి ప్రాంతమంతా మారుమోగింది. జై అమరావతి, జైజై అమరావతి నినాదాలతో అలిపిరి ప్రాంగణం హోరెత్తింది.

నవంబర్ 1న తుళ్లూరు నుంచి న్యాయస్థానం- దేవస్థానం పేరుతో చేపట్టిన యాత్ర 45వ రోజైన ఇవాళ అలిపిరిలో ముగిసింది. 44 రోజులుగా రైతులు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో 450 కి.మీ. పైగా పాదయాత్ర చేశారు. చివరి రోజు మహాపాదయాత్రకు అశేషజనవాహిని తరలివచ్చి రాజధాని అమరావతికి జై కొట్టింది. ఇవాళ తిరుపతికి చేరుకున్న రైతుల పాదయాత్ర నగరంలో 9 కి.మీ. మేర సాగింది. ఒక్క చిత్తూరు జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి జననీరాజనం పలికారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తిరుపతి వీధుల్లో అమరావతి ఆకాంక్షను వినిపిస్తూ లక్ష్యాన్ని చేరుకున్నారు.

రేపటి నుంచి మూడు రోజులపాటు రోజుకు 500 మంది చొప్పున శ్రీవారి దర్శనం చేసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేసింది. తితిదే నియమనిబంధనలను అనుసరించి తాము నడుచుకుంటామని రైతులు స్పష్టం చేశారు. సుదీర్ఘ పాదయాత్రలో తాము పడిన కష్టాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా ఈనెల 17వ తేదీన తిరుపతి వేదికగా భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.

# ఏపీలో సినిమా టికెట్ రేట్లు తగ్గిస్తూ ఇచ్చిన జీవోను రద్దు చేసిన హైకోర్టు




అమరావతి: సినిమా టికెట్ ధరల విషయంలో ఆంధ్రప్రదేశ్ (Andhra pradesh) ప్రభుత్వానికి హైకోర్టు (AP High court)లో ఎదురు దెబ్బ తగిలింది. టికెట్ల రేట్లు తగ్గిస్తూ ఇచ్చిన జీవో నెం.35ను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. పాత విధానంలో టికెట్ల రేట్లు నిర్ణయించేందుకు పిటిషనర్లకు వెసులుబాటు కల్పించింది. టికెట్ రేట్లను తగ్గిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాల్ చేస్తూ థియేటర్ యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా ప్రభుత్వం జీవో ఇచ్చిందని వివరించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని, కొత్త సినిమాలు విడుదలైన సమయంలో టికెట్ రేట్లు పెంచుకునే హక్కు థియేటర్ యజమానులకు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై మంగళవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. సీనియర్ న్యాయవాదులు ఆదినారాయణ రావు, దుర్గా ప్రసాద్ పిటిషనర్ల తరపున వాదనలు వినిపించారు. టికెట్ రేట్లు తగ్గించే అధికారం ప్రభుత్వానికి లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారుజ పిటిషనర్ తరపు న్యాయవాదులు చేసిన వాదనలతో హైకోర్టు ఏకీభవించింది. దీంతో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.35ను సస్పెండ్ చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది.

టికెట్ రేట్లను తగ్గిస్తూ ఏపీ ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్లో జీవో నెం.35ను తీసుకొచ్చింది. ఈ నిర్ణయంపై సినిమా వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. జీవో విషయంలో పునరాలోచించాలని సినీ పరిశ్రమకు చెందిన పలువురు పెద్దలు ప్రభుత్వాన్ని కోరారు. వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి, మంత్రి పేర్ని నానిని కలిసి తమ పరిస్థితి వివరించారు. అయితే, ప్రభుత్వం ఈ విషయంలో వెనకడుగు వేయలేదు. తమకు ఏ సినిమా అయినా ఒకటేనని, పెద్ద సినిమాలు విడుదలైన సమయంలో టికెట్ రేట్లు భారీగా పెంచేస్తున్నారని, దాన్ని నియంత్రించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్ని నాని వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. టికెట్ రేట్ల తగ్గింపు విషయమై సినీ నటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా విమర్శించారు. పారదర్శకత కోసం టికెట్లను ఆన్లైన్ చేసిన ప్రభుత్వం మద్యం అమ్మకాలను కూడా చేయాలని డిమాండ్ చేశారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుందని విమర్శించారు. మరోవైపు చిరంజీవి వంటి అగ్ర హీరోలు సైతం టికెట్ రేట్ల తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పలు వేదికలపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో థియేటర్ యజమానులు ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పుపై ప్రభుత్వ స్పందన వెలువడాల్సి ఉంది.

# ఉద్యోగులకు అండగా జగన్ ప్రభుత్వం

- జీతాలు, పెన్షన్ల ఖర్చులో దేశంలోనే ఏపి టాప్ - అభాగ్యులపాలిట ఆపద్బాంధవి ఆరోగ్యశ్రీ.
- చిన్నారికి ఉచితంగా రూ12 లక్షల ఖరీదైన ఆపరేషన్ - జనవరి నుంచి వృద్ధాప్య పింఛన్ రూ 2500 కి పెంపు
- రాష్ట్రంలో మూడు సూపర్ స్పెషాలిటీ కేన్సర్ ఆసుపత్రులు- ఆరోగ్యశ్రీ పథకం ప్రత్యేక యాప్ ద్వారా సమర్ధవంతమైన సేవలు
- జగనన్న కాలనీల్లో ఇందన సామర్ధ్యపు చర్యలు - జిఎస్టి పరిహారం క్రింద రాష్ట్రాలకు చెల్లించాల్సిన మొత్తం కేంద్రం తక్షణం చెల్లించాలి
- ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉద్యోగులకు అండగా ఉన్నారని, ఉద్యగులు ప్రయోజనాల కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రదాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కోన్నారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లఢించారు. అధికారంలోకి రాగానే 27% ఐఆర్ ఇచ్చారని గుర్తుచేసారు. 2018-19లో ఉద్యోగుల జీతాలు. పెన్షన్ల వ్యయం రూ 52513 కోట్లు కాగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 2020-21 నాటికి రూ 67340 కోట్లకు పెరిగిందని అన్నారు. ప్రభుత్వ మెత్తం వ్యయంలో ఉద్యోగులు జీతాలు, పెన్షన్ల కోసం చేస్తున్న వ్యయం ఆంధ్రప్రదేశ్ లోనే అత్యధికమని అన్నారు. 2018-19లో 32% అయితే 2020-21 నాటికి 36 శాతానికి పెరిగిందని అన్నారు. అంగన్ వాడీ, ఆశా వర్కర్లు సహా వివిధ కేటగిరీలకు చెందిన 301021 మంది ఉద్యోగులకు జగన్ గారి ప్రభుత్వం జీతాలు పెంచిందని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే జీతాలు, పెన్షన్ల ఖర్చు ఏపిలోనే అత్యధికమని అన్నారు.

అభాగ్యుల పాలిట ఆపద్భాంధవి ఆరోగ్యశ్రీ, ఈ పథకం ద్వారా విశాఖ విమ్స్ లో ఓ చిన్నారికి రూ.12 లక్షల ఖరీదైన కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీ ఉచితంగా చేసారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కోన్నారు. మంగళవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లఢించారు. ఆ రోగ్యశ్రీ ద్వారా ఒక చెవికి కాక్లియర్ ఇంప్లాంటేషన్ చేస్తుండగా రెండు చెవలకూ చేసేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటీవల అవకాశం కల్పించారని అన్నారు.రాష్టంలో పింఛన్ లబ్దిదారులకు ప్రబుత్వం కొత్త సంవత్సరం కానుక అందించనుందని, కొత్త ఏడాది జనవరి 1 నుంచి వృద్దాప్య పింఛన్ మెత్తాన్ని రూ2500కి పెంచుతూ జగన్మోహన్ రెడ్డి ప్రబుత్వం నిర్ణయం తీసుకుందిని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన పింఛన్ పెంపు హామీ ముఖ్యమంత్రి నిలబెట్టుకున్నారని అన్నారు.

క్యాన్సన్ బాదితుల కోసం ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకున్నారని రాష్టంలో మూడు ప్రాంతాల్లో మూడు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయనున్నారని అన్నారు. క్యాన్సర్ భాదితులు ట్రీట్ మెంట్ కోసం సుదూర ప్రాంతాలకు వెల్లాల్సిన అవసరం ఇక ఉండదని అన్నారు. భాదితులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి స్థాయిలో చికిత్స అందించనున్నారని అన్నారు.

పేదలకు ఉచిత వైద్యం అందించే వైఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ పథకం సేవలను



సమర్ధవంతంగా ఉపయోగించేలా జగన్ గారి ప్రబుత్వం ప్రత్యేక యాప్ ను అందుబాటులోకి తీసుకొస్తోందని అన్నారు. ఈ యాప్ ద్వారా ప్రజలు తమ సందేహాలు నివృత్తి చేసుకునేలా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి ఆధికారులను ఆదేశించారని అన్నారు.

రాష్టంలో నిర్మిస్తున్న వైఎస్ ఆర్ జగనన్న కాలనీల్లోని ఇళ్లలో అత్యత్తమ ఇందన సామర్ధ్య చర్యలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, లబ్దిదారుల ఇళ్లలో విద్యుద్దీకరణ కోసం ప్రబుత్వం రూ 7080 కోట్ల ఖర్చు చేస్తోందని అన్నారు. ఈ ఇందన సామర్ధ్య చర్యలతో 20 శాతం వరకూ విద్యుత్ ఆదా అయ్యే అవకాశం ఉందని అన్నారు.

జిఎస్టి పరిహారం క్రింద రాష్ట్రాలకు చెల్లించాల్సిన రూ 51798 కోట్లను కేంద్రం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేసారు. కరోనా కారణంగా రాష్ట్రాలకు ఆదాయం తగ్గి అభివృద్ధి, సంక్షేమ పథకాల కొనసాగింపునకు నిధులు కొరత ఎదుర్కోంటున్నాయని అన్నారు. జిఎస్టి వసూళ్లు పెరుగుతున్నందున బకాయిల విడుదలపై దృష్టి పెట్టాలని ఎంపీ విజయ సాయిరెడ్డి అన్నారు.

పర్యావరణ పరిరక్షణలో

# ప్రజలు భాగస్వామ్యం కావాలి

- జీవీఎంసీ కమీషనర్ లక్ష్మిశ



గాజువాక :(విజయభాను న్యూస్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ మంగళవారం గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, జోనల్ కమిషనర్ డి. శ్రీధర్ తో కలిసి గాజువాక ప్రాంతం పలు వార్డులలో పర్యటించారు. ఈ పర్యటనలో కమిషనర్ ముందుగా 73వ వార్డులో పలు ప్రాంతాలలో రోడ్లు, కాలువల పరిశుభ్రతను పరిశీలించారు. సనత్ నగర్ మురికివాడలోగల గెడ్డను ఆనుకొని రక్షణ గోడ నిర్మించాలని 73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత కమిషనర్ ను కోరారు. వార్డులో ఉడా కాలనీ, గొంతినవానిపాలెం, అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో పలు కాలువలు మరమ్మతులకు గురై వ్యర్థాలు పేరుకు పోవటం వలన మురుగునీరు వీధుల్లో, రోడ్లపై పారుతు న్నందున కాలువలు మరమ్మతులను, పలు చోట్ల కొత్తగా కాలువలు నిర్మాణం చేపట్టాలని కార్పొరేటర్ కమిషనరుకు తెలిపారు. అన్న క్యాంటీన్ ఆనుకొని ఉన్న సెంటర్ మీడియన్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు మొక్కలను నాటి, సుందరీకరణ చేపట్టాలని కార్పొరేటర్ కోరారు. అనంతరం కమిషనర్, శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్, ఉడా కాలనీలోని ఆదర్శ గ్రౌండ్ ను పరిశీలించారు. ఈ కాలనీలో గల అతిపెద్ద ఆదర్శ గ్రౌండ్ లో విద్యుత్ దీపాలు లేనందున రాత్రిపూట అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ఆట స్థలంలో ఒక ప్రధాన గేటును, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని శాసనసభ్యులు కమిషనరును కోరారు. అనంతరం ఉడా కాలనీ మెయిన్ రోడ్ లో విశాలమైన సెంటర్ మీడియన్లో ఫలసాయాన్నిచ్చే మొక్కలు, మద్ది, వేప మొక్కలు కమిషనర్, శాసనసభ్యులు, కార్పొరేటరు, అధికారులు, వార్డు శానిటరీ కార్యదర్శులు నాటారు. కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచేలా ప్రజలకు అవగాహన పరచాలని వార్డు శానిటరీ కార్యదర్శులకు శాసనసభ్యులు, కమిషనర్ సూచించారు.

ప్లాస్టిక్ ఫ్రీ వార్డుగా 73వ వార్డును అభివృద్ధి చేయుటకు తమ వంతు కృషి చేయాలని వార్డ్ కార్పొరేటర్ భూపతిరాజు సుజాతను కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ డి. శ్రీధర్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, ఎడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజనీరు ప్రసాద్ బాబు, ఎఎంఒహెచ్ డాక్టర్ కిషోర్, ఎసిపి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జీవీఎంసీ కమీషనర్ లక్ష్మి శ లు పాల్గొని విశాఖ ను కాలుష్య రహిత నగరంగా, స్వచ్ఛ విశాఖ గా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ భూపతిరాజు సుజాత వైకాపా నేతలు, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష ఉన్నంత కాలం సిరివెన్నెల చిరంజీవి



- బీవికె కళాశాలలో సిరివెన్నెల సంస్మరణ సభ
- సంఘాన్ని జాగృతం చేసే శక్తి సిరివెన్నెల పాటకు ఉంది
- ప్రతి పాట భారతమాత అర్చనకు ఒక పుష్పం
- పాటల పల్లకి.. స్మృతి సంచిక - నందివర్ధనాలు పుస్తకం ఆవిష్కరణ


ద్వారకా నగర్ (విజయభాను న్యూస్ ) : తెలుగు భాష,పాట ఉన్నంతకాలం సిరివెన్నెల సీతారామశాస్త్రి చిరంజీవిగానే ఉంటారని కళా హాస్పిటల్ అధినేత, సంఘ సేవకులు డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి సిరివెన్నెల సీతారామశాస్త్రి ఔన్నత్యాన్ని కొనియాడారు.



మంగళవారం ద్వారకా నగర్ లోని బివికె డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సిరివెన్నెల సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సిరివెన్నెల సీతారామశాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ప్రముఖ సాహితీవేత్త, అఖిల భారతీయ సాహిత్య పరిషత్ విశాఖపట్నం శాఖ అధ్యక్షులు డాక్టర్ డి వి సూర్యారావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి మాట్లాడుతూ ప్రముఖ సినీ గేయ రచయితగా , కవిగా , నటుడుగా, గాయకుడుగా సినీ వినీలాకాశంలో సిరివెన్నెల సీతారామ శాస్త్రి తెలుగు భాష ఉన్నంత కాలం ఆయన మధుర స్మృతులు మనతోనే ఉంటాయన్నారు. చలనచిత్రాలలో సాహితీ విలువలకు సిరివెన్నెల పట్టం కట్టారని చిరకాలం నిలిచిపోయే పాటలు రాశారని గుర్తు చేశారు.

సినిమా పేరు( సిరివెన్నెల)ని ఇంటిపేరుగా మార్చుకుని చేంబోలు సీతారామశాస్త్రి తెలుగు సినీ పాటల స్థాయిని పెంచిన మహానుభావుడని కొనియాడారు. హిందూ ధర్మ పరిరక్షణ, కృష్ణశాస్త్రి లోని భావుకత, శ్రీశ్రీ లోని విప్లవాత్మకత కలిగిన కథలను గేయాలను రచించి సమ సమాజాన్ని ముందుకు నడిపేందుకు యువతను జాగృతం చేసే రచనలెన్నో చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి విద్యా భారతి, అఖిలభారత అధ్యక్షులు దూసి రామకృష్ణారావు మాట్లాడుతూ సీతారామ శాస్త్రి దేశభక్తి, జాతీయ దృక్పథం గల గొప్ప కవి అని భారతీయ సంస్కృతి వైశిష్ట్యాన్ని గీతాల ద్వారా ప్రజలకు అందించాలని పేర్కొన్నారు. అనంతరం సిరివెన్నెల సోదరుడు శ్రీ రామ శాస్త్రి మాట్లాడుతూ సమాజాన్ని జాగృతం చేసే శక్తి సిరివెన్నెల పాటకు ఉందని తన సోదరుడితో తనకున్న అనుబంధాన్ని వ్యక్తం చేశారు.డాక్టర్ యమ్ విజయ్ గోపాల్, ఏవి రెడ్డి నాయుడు, వై సత్య రావు మొదలైన వ్యక్తులు సిరివెన్నెల తో తమ అనుబంధాన్ని కవిత్వ వైభవాన్ని వ్యక్తం చేశారు. అఖిల భారతీయ సాహిత్య పరిషత్ విశాఖపట్నం శాఖ కార్యదర్శి శేఖర మంత్రి ప్రభాకర్ రావు సభ అతిథులకు స్వాగతం పలికారు. బి వి కే కళాశాల కరస్పాండెంట్ వై శ్రీధర్, ప్రిన్సిపాల్ జి వి ఎస్ కె వి కళ్యాణి ఈ కార్యక్రమానికి సారథ్యం వహించారు. అనంతరం పాటల పల్లకి సిరివెన్నెల సీతారామశాస్త్రి స్మృతి సంచిక - నందివర్ధనాలు పుస్తకాన్ని ఆవిష్కరించారు.



చదవండి
చదివించండి
విజయభాను





స్థానిక సంస్థల ఎమ్మెల్సీలుగా ఏకగ్రీవంగా ఎన్నికై పదవీ బాధ్యతలు చేపట్టి విశాఖపట్నం చేరుకున్న వంశీకృష్ణ శ్రీనివాస్, వరుదు కళ్యాణి లకు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపిన వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి మరియు పేడాడ నర్సింగరావు కుటుంబ సభ్యులు.

జివిఎంసి పాఠశాలల్లో మెరుగైన విద్య దిశగా

# ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వర్తించాలి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన విద్య అందించే దిశగా ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వర్తించాలని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పిలుపునిచ్చారు. మంగళవారం జివిఎంసి సమావేశ మందిరంలో జివిఎంసి పరిధిలో ఉన్న 27 పాఠశాలలలో ఖాళీగా ఉన్న 8 ప్రధానోపాధ్యాయుల పదవులను అర్హత కలిగిన ఉపాధ్యాయులకు (స్కూల్ అసిస్టెంట్ టీచర్లకు) కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పదోన్నతి కల్పించి ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, జివిఎంసి పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించే దిశగా జివిఎంసి అన్న మౌలిక సదుపాయాలు కల్పించిందని, ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే దిశగా బాధ్యతతో పదోన్నతులు పొందిన ప్రధానోపాధ్యాయులు విధులు నిర్వర్తించాలని నగర మేయర్ ఆదేశించారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియలో ఇంచార్జ్ అదనపు కమిషనర్/జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి. విజయభారతి, జిల్లా విద్యాశాఖ ప్రతినిధి కె.సువర్ణ కుమారి, జివిఎంసి ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసురావు, ప్రధానోపాధ్యాయ పదోన్నతులు పొందిన డి. శాంతకుమారి, ఎన్ఎన్ఎం సాయిలక్ష్మి, ఎన్. సుమతి బాయి, ఎల్. అరుణ్ కుమారి, కె. రుధిర రాణి, ఎం. రాజ్యలక్ష్మి, ఎం. తిరుమల శ్రీదేవి, పి. నీరజ, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com